జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 21 ఆగస్టు 2026 పేజీలు : 8




# ఒక రోడ్డుకు బ్రిడ్జి లేక అవస్థలు

## మరోపక్క ఉన్న బ్రిడ్జిని కూల్చివేత



వాంకిడి మండలంలోని కిరిడి గ్రామంలో ప్రజలకు రాకపోకల విషయంలో కష్టాలు తప్పడం లేదు ఒకవైపు బ్రిడ్జి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా మరోవైపు గ్రామానికి ఉన్న బ్రిడ్జిని సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా కూల్చివేయడం చర్చనీయాంశంగా మారింది దీంతో గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కిరిడి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతూ ఇప్పటికే ఉన్న బ్రిడ్జిని కూల్చివేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు




## ఈ నెల 24 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమని వెల్లాము

తమ సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఆటో డ్రైవర్లు (యూనియన్ ) ప్రకటించారు. ఎన్నికల ముందు ఒక మాట.. గెలిచిన తర్వాత మరో మాట అన్నట్లుగా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తూ ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోవడం లేదని మంచిర్యాల జిల్లా ఐకాస ఆధ్వర్యంలోని ఆటో డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల సంఖ్య తగ్గిపోవడంతో ఆటోలు నడిపి కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. మరోవైపు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు, ఫైనాన్స్ భారం, మరమ్మతులు, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, చలాన్లు తదితర ఖర్చులతో ఆటో డ్రైవర్ల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని తెలిపారు.

# బిల్ పేమెంట్ చుట్టూ చర్చ.. అసలు మతలబేంటి?

- బిల్ సంతకానికి ఉప సర్పంచ్ జాప్యం.. పర్సెంటేజీ డిమాండ్ చేస్తున్నారంటూ ఆరోపణలు
- వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా చేపట్టిన పనుల బిల్లుపైనే వివాదం
- విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తేవాలని గ్రామస్థుల డిమాండ్



# జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలి

- పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు
- ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్



# జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలి

## పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

### ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్





**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సాంకేతిక విద్యా సంస్థలపై తీసుకొచ్చిన జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పాలిటెక్నిక్ విద్యార్థులు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. సాంకేతిక విద్యా మండలి (ఎస్ బిటిఈటి ) ను శక్తి స్కీమ్‌లో విలీనం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి వామపక్ష విద్యార్థి సంఘాలైన పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ, ఏఐఎస్‌బీతో పాటు నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) నాయకులు మద్దతు ప్రకటించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణిని విడనాడాలని హెచ్చరించారు. ఇన్నాళ్లుగా ఎస్ బిటిఈటి ద్వారా విద్యను కొనసాగిస్తూ భవిష్యత్ ఇంజినీర్లుగా ఎదగాలనే లక్ష్యంతో పాలిటెక్నిక్ కళాశాలల్లో చేరుతున్న విద్యార్థుల భవిష్యత్తును శక్తి స్కీమ్ పేరుతో గందరగోళంలోకి నెట్టడం సరికాదన్నారు. ఇప్పటికే ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులకు తగిన ఉద్యోగావకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, ఎంతో మంది నిరుద్యోగులుగా మిగులుతున్నారని అన్నారు. ఇంజినీరింగ్, ప్రోగ్రామింగ్ తదితర సాంకేతిక విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులను కూడా శక్తి స్కీమ్‌లో విలీనం చేసి భవిష్యత్‌లో నిరుద్యోగులుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని వీడి జీవో నెం.97ను వెంటనే రద్దు చేసి ఎస్ బిటిఈటి ను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణలో ఢిల్లీ తరహాలో మరో జెన్ జడ్ ఉద్యమం ఉద్ధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థుల ఆగ్రహాన్ని ప్రభుత్వం తక్కువగా అంచనా వేయవద్దని, పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్, సన్నీ గౌడ్, తిరుపతి, రాకేష్‌తో పాటు పలువురు పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా వృద్ధుల సంక్షేమంపై ఆత్మపరిశీలన అవసరం

## వృద్ధాప్యం భారమా..? అనుభవాల భాండాగారమా..?

### డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్



**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా వృద్ధుల పట్ల సమాజం, కుటుంబాలు, ప్రభుత్వాల బాధ్యతలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 21న నిర్వహించే ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డే వృద్ధుల హక్కులు, ఆరోగ్యం, ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం వంటి అంశాలపై అవగాహన కల్పించడానికి ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. సమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్స్ పాత్ర ఎంతో కీలకమని, కుటుంబాలను నిలబెట్టిన వారు, పిల్లలను చదివించి ఉన్నత స్థాయికి చేర్చిన వారు, దేశ ఆర్థికాభివృద్ధికి తమ వంతు సేవలు అందించిన వారు నేటి వృద్ధులేనని ఆయన పేర్కొన్నారు. వృద్ధాప్యంలో వారికి జాలి కాదు.. గౌరవం, భద్రత, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. వృద్ధులకు ఆరోగ్య సమస్యలు ప్రధాన సవాలుగా మారుతున్నాయని, వయస్సు పెరిగేకొద్దీ వైద్య ఖర్చులు అధికమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత లేదా రాయితీ చికిత్సలు, ఆరోగ్య బీమా సౌకర్యాలను మరింత విస్తరించాలని కోరారు. అలాగే పెన్షన్లు, సామాజిక భద్రతా పథకాలు ధరల పెరుగుదలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తగ్గిపోవడం, ఉద్యోగాల కోసం పిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లడం వల్ల అనేక మంది వృద్ధులు ఒంటరితనాన్ని ఎదుర్కొంటున్నారని, వారికి ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా ప్రేమ, ఆప్యాయత, మానసిక భరోసా కూడా అవసరమని పేర్కొన్నారు. వృద్ధులను కుటుంబానికి భారంగా కాకుండా అనుభవ సంపదగా చూడాలని సూచించారు. ప్రజా రవాణా, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, బ్యాంకుల్లో సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక సౌకర్యాలు మెరుగుపరచాలని, డిజిటల్ సేవల వినియోగంలో వృద్ధులకు సహాయక వ్యవస్థలు ఏర్పాటు చేయాలని వేణు మాధవ్ కోరారు. వృద్ధుల జ్ఞానం, అనుభవం సమాజానికి గొప్ప ఆస్తి అని, యువత వారికి దగ్గరయ్యే కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తరాల మధ్య అనుబంధం పెరుగుతుందని తెలిపారు. వృద్ధాప్యం జీవితానికి ముగింపు కాదని, అది అనుభవానికి పరిపక్వ దశ అని పేర్కొన్న ఆళవందార్ వేణు మాధవ్, సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించడం అంటే మన భవిష్యత్తును గౌరవించడమేనని అన్నారు.

## జన్నారంలో పేకాట స్థావరంపై దాడి

ఐదుగురి అరెస్ట్-ఒకరు పరారీ



**జన్నారం,ఆగస్ట్20(ప్రజాజ్యోతి)**జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సేవదాస్ నగర్ చర్చి సమీపంలో బుధవారం అర్ధరాత్రి ఆరుగురు వ్యక్తులు పేక ముక్కలతో డబ్బులు పెట్టి మూడుముక్కల పేకాట ఆడుతున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ కు సమాచారం అందగా, సమాచారం మేరకు ఎస్సై ఉదయ్ కిరణ్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకోగా అందులోనుండి ఒకరు పారిపోయారు. పేకాట ఆడుతూ పట్టుబడిన వారిలో కుంట రాములు, జాదవ్ నూర్ సింగ్ ,జాడీ ప్రదీప్ కుమార్, దుర్గం అనిల్, ఎండి తబ్రేజ్ లు ఉండగా బోదాసు నరసింహ అనే వ్యక్తి తప్పించుకొని పారిపోయినట్లు, తప్పించుకునే పారిపోయిన ఆ వ్యక్తిని కూడా పట్టుకుంటామని ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు వీరి వద్దనుండి నగదు రూపాయలు 2360, పేక ముక్కలు, మొబైల్ ఫోన్లు మరియు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు.



**లక్షెటిపేట, ఆగస్టు 20,(ప్రజాజ్యోతి):** జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూ సంబంధిత అంశంపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత అంశంపై అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీస్ కు నోటీసుల జారీ, తదుపరి చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించి, సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, ఆర్ ఐ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ




**మంచిర్యాలరూరల్ ఆగస్టు20(ప్రజాజ్యోతి)** మంచిర్యాల నియోజక వర్గంలోని హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్(రెవిన్యూ)వి. రాములు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా,భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించాలని పేర్కొన్నారు.ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీస్ కు నోటీసుల జారీ,తదుపరి చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించి, సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భూసంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత తొందరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అతీఖ్,ఆర్ఐలు ప్రభు, మంగ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నేతలకు బుద్ధి రావాలి

**బీసీల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడాలి**

**బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ పేరం అలేఖ్య**

**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణలో బీసీలకు సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం సాగుతున్న పోరాటాన్ని కొందరు బీసీ నేతలు తమ కుటుంబ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ పేరం అలేఖ్య విమర్శించారు. బీసీల సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత, కుటుంబ వివాదాలను బీసీలపై దాడిగా చిత్రీకరిస్తూ సెంటిమెంట్‌తో చెలగాటం ఆడటం సరైంది కాదన్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో తగిన ప్రాతినిధ్యం వంటి అంశాలపై సామాన్య బీసీ బిడ్డలు ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. పదవులు అనుభవించిన కొందరు బీసీ నేతలు మాత్రం అసలు సమస్యలను పక్కనపెట్టి కుటుంబ వివాదాలను బీసీ సమస్యలుగా చిత్రీకరించడం ద్వారా సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అలేఖ్య ఆరోపించారు. "ఇది బీసీ వాదం కాదు.. అవకాశవాదం" అని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు. బీసీల ఓట్లతో గెలిచి అధికారాన్ని, పదవులను అనుభవించిన వారు బీసీ హాస్టళ్ల అభివృద్ధి, బీసీ కార్పొరేషన్ల బలోపేతం, బీసీ విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాల కోసం ఎంత మేరకు కృషి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పేరు రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకోవడం మానుకోవాలని సూచించారు. బీసీ వాదం అంటే ఒక కుటుంబానికి రక్షణ కవచం కాదని, రాష్ట్రంలోని వందలాది బీసీ కులాల ఆత్మగౌరవం, హక్కులు, భవిష్యత్తు కోసం నిలబడటమే నిజమైన బీసీ వాదమని ఆమె అన్నారు. కులగణన, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై బీసీ సమాజం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇకనైనా బీసీ నేతలు వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి బీసీల సమస్యలపై దృష్టి సారించాలని, బీసీల బాధను రాజకీయాలకు అమ్ముకోవడం మానుకుని వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిజాయితీగా పోరాడాలని పేరం అలేఖ్య కోరారు.

# బొగ్గు గని మాజీ ఉద్యోగుల కనీస పెన్షన్ రూ.15 వేలకు పెంచాలి

**మెడికల్ కార్డు వైద్య పరిమితిని రూ.8 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచాలి**

**సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి**

**పాత మంచిర్యాలలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులతో సన్నాహక సమావేశం**

**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** బొగ్గు గని మాజీ ఉద్యోగుల కనీస పెన్షన్‌ను రూ.15 వేలకు పెంచాలని, మెడికల్ కార్డు (సిపిఆర్ ఎస్ఎస్ --ఎన్ఇ) వైద్య పరిమితిని ప్రస్తుత రూ.8 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ ,9 న నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పాత మంచిర్యాలలోని మైదానంలో గురువారం సింగరేణి విశ్రాంత ఉద్యోగులతో సన్నాహక సమావేశాను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యలను సంఘం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పెన్షన్ పెంపుతో పాటు అర్హత కలిగిన విశ్రాంత ఉద్యోగులకు 2016 జూలై 1 నుంచి రావాల్సిన రూ.20 లక్షల గ్రాట్యుటీని ఇప్పించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారమే జిల్లా సంఘం ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. ప్రతి సమస్యను ఐక్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ జాతీయ సంఘాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు కృషి చేస్తామని అన్నారు. విశ్రాంత ఉద్యోగులందరూ ఒకే చోట చేరి కుటుంబ సభ్యుల్లా ఆత్మీయంగా కలుసుకోవాలనే ఉద్దేశంతో మంచిర్యాల జిల్లాలో తొలిసారిగా సెప్టెంబర్ 9న ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మేళనంలో చర్చించిన సమస్యలపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి కేంద్ర బొగ్గు మంత్రికి, కోల్ ఇండియా యాజమాన్యానికి పంపేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విశ్రాంత ఉద్యోగుల ఐక్యతే తమ బలమని, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నాయకులు అన్నారు. ఎవరో వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని ఎదురుచూడ కుండా,



స్వయంగా సమావేశాలు నిర్వహించుకుని హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఇతర ప్రాంతాలకు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘాల నాయకులతో పాటు గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయానికి చెందిన రీజినల్ కమిషనర్లను కూడా ఆహ్వానించినట్లు తెలిపారు. పాత మంచిర్యాల ప్రాంతంలోని విశ్రాంత ఉద్యోగులు సహకరించి తొలి సారి జరుగుతున్నా ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, జిల్లా అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అలవోయిన గంగయ్య, పానుగంటి .పోచన్న, పాత మంచిర్యాల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నాడం వెంకటి, ప్రధాన కార్యదర్శి పానుగంటి పోచయ్య, కోశాధికారి సంగం చంద్రమౌళి, ఉపాధ్యక్షులు పానుగంటి రాయలింగు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొలిశెట్టి చంద్రయ్య, సహాయ కార్యదర్శి ఎస్. అంకులు, జాబు రాజయ్య, కుదిరె లక్ష్మయ్య, బియ్యాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా అక్కడి విశ్రాంత ఉద్యోగులు హామీ ఇచ్చారు.

# ఎస్ఐ పిసి ఉద్యోగాల ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో డీసీపీ ఎ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, బెల్లంపల్లి ఆర్ఐ సంపత్‌లతో కలిసి ఉచిత శిక్షణకు సంబంధించిన గోడ ప్రతులను కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులకు 90 రోజుల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడంతో పాటు, ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీతో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఐ--పిసి ఎంపిక ప్రక్రియలో కీలకమైన ఈవెంట్స్‌కు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. అర్థమెటిక్, రీజనింగ్‌కు వరంగల్ లెజెండ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఎం. రాధాకృష్ణ, కాకినాడ శ్యామ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన యాకయ్య, కరీంనగర్ కేఎన్ఆర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన గోపి, హైదరాబాద్ యూనిక్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన జి. రమేష్, బీఎపీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన నాగరాజును ఫ్యాకల్టీగా నియమించినట్లు తెలిపారు. జనరల్




స్టడీస్, కరెంట్ అఫైర్స్‌కు ఆర్‌సీ రెడ్డి ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన సైదులు, తెలంగాణ హిస్టరీకి జయశంకర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన రవీందర్, జియోగ్రఫీకి హైదరాబాద్ యూనిక్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన వెంకట్ రెడ్డి, పాలిటీకి హైదరాబాద్ శ్రీ ప్రైన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శ్రీనివాస్, ఫిజిక్స్, కెమిస్ట్రీకి హైదరాబాద్ హెచ్ఐపీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన రాజును ఫ్యాకల్టీగా నియమించినట్లు వివరించారు. ఆగస్టు 20 నుంచి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో దరఖాస్తులు స్వీకరిస్తామని, ఆగస్టు 31న తరగతులు ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు 8712538278, 9490906773 నంబర్లకు ఫోన్ చేసి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని, వాట్సాప్ ద్వారా కూడా వివరాల నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాలు సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా ఉద్యోగులకు అయోధ్య, వారణాసిలో హాలిడే హోమ్ సౌకర్యం




మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి): కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఉద్యోగులకు అయోధ్య, వారణాసి నగరాల్లో హాలిడే హోమ్ సౌకర్యాన్ని కొనసాగిస్తూ సంస్థ పరిపాలనా విభాగం ఆగస్టు 13న సర్క్యులర్ జారీ చేసింది. ఈ సౌకర్యం 2026 సెప్టెంబర్ 1 నుంచి 2028 ఆగస్టు 31 వరకు అందుబాటులో ఉంటుంది. అయోధ్యలో రాంపథ్ ప్రాంతంలోని మెసర్స్ స్టెర్లింగ్ (కల్యాణ్ కేకే హోటల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్)లో రెండు గదులు, వారణాసిలో వరుణా బ్రిడ్జి ప్రాంతంలోని మెసర్స్ సఫైర్ గ్రాండ్‌లో రెండు గదులు ఉద్యోగులకు కేటాయించారు. ఒక్కో గదికి రోజుకు రూ.400 చార్జీగా నిర్ణయించారు. ఉద్యోగి ఒక హాలిడే హోమ్‌లో గరిష్ఠంగా మూడు రోజులు బుక్ చేసుకోవచ్చు. ఒకే ప్రదేశంలో ఒక క్యాలెండర్ సంవత్సరంలో గరిష్ఠంగా రెండు గదులను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. వాస్తవ ప్రయాణ తేదీకి 75 రోజుల ముందు నుంచి బుకింగ్ ప్రారంభమవుతుంది. ఒక ఉద్యోగి ఏడాదిలో గరిష్ఠంగా మూడు వేర్వేరు ప్రదేశాల్లో హాలిడే హోమ్ సౌకర్యాన్ని పొందవచ్చు. బుకింగ్‌ను ఇతరుల పేరుకు బదిలీ చేయడం నిబంధనలకు విరుద్ధమని సంస్థ స్పష్టం చేసింది. బుకింగ్ రద్దు చేయాలంటే కనీసం ఏడు రోజుల ముందుగా రద్దు చేసుకోవాలి. లేనిపక్షంలో చెల్లించిన మొత్తం తిరిగి చెల్లించరు. దరఖాస్తులో ఉద్యోగి ఈఐఎస్/సీఐఎస్ కోడ్, మొబైల్ నంబర్, ఈ-మెయిల్, పోస్టింగ్ ప్రదేశం తదితర వివరాలను తప్పనిసరిగా పేర్కొనాలి. ఉద్యోగితో పాటు ప్రయాణించే కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన నిర్ణీత డిక్లరేషన్‌ను కూడా జత చేయాలి. దరఖాస్తును సంబంధిత కంట్రోలింగ్ ఆఫీసర్ ద్వారా పంపించాల్సి ఉంటుంది. గది, రోజుకు రూ.400 చొప్పున వర్తించే మొత్తం మొత్తానికి సంబంధించిన డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చెక్కును కోల్ ఇండియా లిమిటెడ్ పేరుతో జత చేయాలని సూచించారు. అయోధ్య వారణాసి దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలు కావడంతో ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి పర్యటించేందుకు ఈ హాలిడే హోమ్ సౌకర్యం ఉపయోగకరంగా ఉంటుందని సంస్థ పేర్కొంది. నిర్ణీత నిబంధనలు, విధానాలను పాటిస్తూ కోల్ ఇండియా ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు.

# ఒక రోడ్డుకు బ్రిడ్జి లేక అవస్థలు మరోపక్క ఉన్న బ్రిడ్జిని కూల్చివేత





వాంకిడి ఆగస్టు 20 ప్రజా జ్యోతి వాంకిడి మండలంలోని కిరిడి గ్రామంలో ప్రజలకు రాకపోకల విషయంలో కష్టాలు తప్పడం లేదు ఒకవైపు బ్రిడ్జి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా మరోవైపు గ్రామానికి ఉన్న బ్రిడ్జిని సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా కూల్చివేయడం చర్చనీయాంశంగా మారింది దీంతో గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కిరిడి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతూ ఇప్పటికే ఉన్న బ్రిడ్జిని కూల్చివేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు బ్రిడ్జిని కూల్చివేసే ముందు ప్రత్యామ్నాయ రాకపోకల మార్గం ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఒకవైపు బ్రిడ్జి కోసం ఎదురుచూపులు మరోవైపు ఉన్నదీ కూల్చివేత గ్రామంలోని మరో ప్రాంతంలో బ్రిడ్జి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉండగా ప్రజలకు ఉపయోగపడుతున్న బ్రిడ్జిని కూల్చివేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు వర్షాకాలంలో రాకపోకలకు మరింత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సీసీ రోడ్డు నిర్మాణం అవసరమే అయినప్పటికీ నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు రాకపోకల ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు బ్రిడ్జి కూల్చివేతకు సంబంధించిన అనుమతులు నిర్మాణ ప్రణాళిక ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు వార్త ప్రచురితమైనా స్పందించని అధికారులు కిరిడి గ్రామంలో బ్రిడ్జి కూల్చివేతపై పత్రికల్లో వార్తలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ప్రజా సమస్యపై వార్త వెలువడిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాల్సిన అధికారులు మౌనం వహించడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు ప్రజలకు ఇబ్బందులు కలిగేలా పనులు కొనసాగకుండా సంబంధిత శాఖ అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు బ్రిడ్జి కూల్చివేతకు కారణాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతపై సమగ్ర వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని బ్రిడ్జి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## నిత్యావసర సరుకులు అందజేత.



లక్షెట్టిపేట, ఆగస్టు 20(ప్రజాజ్యోతి): మండలంలోని రంగపేటకు చెందిన పారిశుద్ధ్య కార్మికుడు ఆవుల వెంకటేష్ ఇటీవల మరణించడంతో గురువారం హెల్పింగ్ ట్రస్ట్ రంగపేట ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. హెల్పింగ్ ట్రస్ట్ వారు 50 కేజీల బియ్యంతో పాటు పలు రకాల సరుకులు అందజేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పకుర్తి నారాయణ, తోటపల్లి మహేందర్, సిసింద్రీ, సతీష్, శ్రీనివాస్ రవి, షఫీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం



రామకృష్ణాపూర్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి): రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశాన్ని ఆధునిక, సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దడంలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించిన దార్శనిక నాయకుడని కొనియాడారు. మాజీ జెడ్పీటీసీ యాకూబ్ అలీ, అధికార ప్రతినిధి మొట్టే సుధాకర్ మాట్లాడుతూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాముక శిరీష, పల్లె శ్రీదేవి, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్‌చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పోలం సత్యనారాయణ, నాయకులు గోపు రాజం, దాముక రమేష్, వనం యాదగిరి, ఎర్రబెల్లి రాజేష్, కట్ల రమేష్, బొద్దుల ప్రేమ్‌సాగర్, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలేటి వెంకటేష్, బోనగిరి రవీందర్, రంజిత్‌కుమార్, గోళ్ల మల్లేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు దీప, పుష్ప, రాజేశ్వరి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న వృద్ధుడు



రామకృష్ణాపూర్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి): దొరికిన మొబైల్‌ను పోలీసులకు అప్పగించి 80 సంవత్సరాల పురం శెట్టి కనకయ్య నిజాయితీ చాటుకున్నారు. శ్రీనివాస్‌నగర్‌కు చెందిన ఆయన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి. దొరికిన ఫోన్‌ను రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జె. శ్రీధర్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా కనకయ్యను ఎస్సై అభినందించారు.

# సైన్స్‌ను సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** విద్యార్థులు సైన్స్‌ను సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్ అంశాలను సృజనాత్మకంగా అర్థం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సైన్స్ డ్రామా వంటి కార్యక్రమాలు మంచి వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ప్రకృతి పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తదితర సమకాలీన అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు అభినందనీయంగా ఉన్నాయని తెలిపారు. సమాజంలో ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను సైన్స్ ఆధారంగా విద్యార్థులు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన బృందం రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు అర్హత సాధించిందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 11 మండలాల నుంచి 22 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ జిల్లా స్థాయి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులు పోటీ స్ఫూర్తితో తమ ప్రతిభను ప్రదర్శించి సైన్స్ పట్ల ఆసక్తిని చాటుకున్నారని తెలిపారు . అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ రూప రెడ్డి హత్యకు నిరసనగా ట్రస్మా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**జన్నారం,ఆగస్ట్20(ప్రజాజ్యోతి)** నల్లగొండ జిల్లాలోని నాగర్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూప రెడ్డి హత్యను నిరసిస్తూ జన్నారం మండల ట్రస్మా ఆధ్వర్యంలో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి గురువారం రోజున ధర్మారం చౌరస్తా నుండి తెలంగాణ విగ్రహం వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల పైన విద్యార్థులు దాడులకు పాల్పడడం అత్యంత బాధాకరమని, చెడు అలవాటులకు బానిసైనా విద్యార్థులు ప్రిన్సిపాల్ రూప రెడ్డిని దారుణంగా 27 సార్లు కత్తితో పొడిచి చంపడం సమాజానికి తీరని మచ్చ అన్నారు. పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు ఒక కంట కనిపెడుతూ ఉండాలని, సెల్ ఫోన్ కు దూరంగా ఉండేలా చూడాలని కోరారు. చిన్న వయసులోనే విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై మానవత్వాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ నిర్మూలనకు ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడంతోపాటు రూపా రెడ్డి హత్య కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకొని చట్ట ప్రకారం శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో ట్రస్మా మండల అధ్యక్షుడు అమర గొండ సతీష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కస్తూరి సతీష్,కోశాధికారి ఎర్ర సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్,ట్రస్మా సభ్యులు రవీందర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**జన్నారం,ఆగస్ట్20(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను గురువారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు.కొన్ని రోజుల క్రితం మృతి చెందిన మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగాధర్ తల్లి,అలాగే యాదగిరి నరసింగ రావు కుటుంబాన్నీ, కలమడుగు గ్రామానికి చెందిన అనారోగ్యంతో మృతి చెందిన నీరెడ్డి ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నందు నాయక్, మేకల మాణిక్యం,గుర్రం మోహన్ రెడ్డి,బొంతల మల్లేష్,దాముక కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## చెన్నూరు ప్రజలకు 'ఓపెన్ బాక్స్'..

### సమస్యల పరిష్కారానికి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కొత్త ప్రయత్నం




**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** పార్టీ, కులం, మతం, వర్గం అనే ఎలాంటి తేడాలు లేకుండా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని పరిష్కరించడమే తన లక్ష్యమని రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా తన దృష్టికి తీసుకువచ్చేందుకు 'ఓపెన్ బాక్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ ప్రజలు తమకు ఉన్న సమస్య ఏదైనా, ఏదైనా ఫిర్యాదు ఉన్నా, చివరకు తనపైనే ఫిర్యాదు చేయాలనిపించినా స్వేచ్ఛగా తెలియజేయవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం పెన్ను, పేపర్ తీసుకుని తమ సమస్యను లేదా ఫిర్యాదును స్పష్టంగా రాసి ఓపెన్ బాక్స్‌లో వేయాలని సూచించారు. ఈ ఓపెన్ బాక్స్ తాళం తన దగ్గరే ఉంటుందని, తానే స్వయంగా బాక్స్‌ను తెరిచి అందులో ప్రజలు వేసిన ప్రతి లేఖను చదివి పరిశీలిస్తానని తెలిపారు. ప్రజలు తెలియజేసే సమస్య లేదా ఫిర్యాదు వాస్తవమైనదైతే, దానిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. ప్రజలు ఎలాంటి భయాలు, సంకోచాలు లేకుండా తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకులు



**ఆసిఫాబాద్ ఆగష్టు 20 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని గణేష్‌పూర్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో గొయగావ్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. షేక్ జమీర్, షేక్ నబి, షేక్ ఖాజా, సైద్ జలాని, ఫెరోజ్, దినేష్, చంద్, రఫీక్, వాజీద్, మహ్మద్ ఖాన్ తదితరులతో పాటు సుమారు వంద మంది కాంగ్రెస్‌లో చేరినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్‌లో చేరిన వారు పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గురునులే మెంగజి, మాజీ అధ్యక్షుడు గురునులే నారాయణ, డీసీసీ ఉపాధ్యక్షులు తారీఖ్, భీమ్‌రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డికొండ మహేశ్, టౌన్ అధ్యక్షుడు ధన్వల్కర్ కమలేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దిశ సమావేశం సెప్టెంబర్ 15న

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెప్టెంబర్ 15వ తేదీ ఉదయం 10:30 గంటలకు దిశ త్రైమాసిక సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీ రూపంలో ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం 2 గంటలలోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి సకాలంలో తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన తెలిపారు.

## భీమారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ





**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జోన్ జైపూర్ సబ్‌డివిజన్ పరిధిలోని భీమారం పోలీస్‌స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది కిట్ సామగ్రి, దుస్తుల ధరింపు, క్రమశిక్షణ తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడిన డీసీపీ వారి విధుల నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలతో పాటు ముఖ్యమైన రికార్డులు, కేసు దస్త్రాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, కేసులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కేసులు, ఇతర వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, న్యాయస్థానాలతో సమన్వయంతో పనిచేస్తూ కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డీసీపీ సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలని, నేరాల నివారణకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, ఎస్ఐ రాజేందర్ పాల్గొన్నారు.

# ఎస్టీ హోదా సాధించే వరకు ఉద్యమం

### మాలీలకు ఎస్టీ హోదా కల్పించాలి బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### మాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్‌రావు



**ఆసిఫాబాద్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి**మాలీ కులస్థులకు ఎస్టీ హోదా కల్పించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్‌రావు డిమాండ్ చేశారు. ఎస్టీ హోదా సాధించే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. మాలీ సమాజం ఐక్యతతో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా శ్యామ్‌రావు మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో బీజేపీ నాయకులు మాలీ కులస్థులకు ఎస్టీ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఎన్నికలు పూర్తయిన తర్వాత ఈ అంశాన్ని పార్లమెంట్, అసెంబ్లీలో తగిన స్థాయిలో ప్రస్తావించడం లేదని విమర్శించారు. ఎంపీ గడ్డం నగేష్, ఎమ్మెల్యే హరీష్‌బాబు సహా బీజేపీ ప్రజాప్రతినిధులు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో మాలీల ఎస్టీ హోదా అంశాన్ని ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల సమయంలో మాలీ సమాజానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు మాలీల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఎస్టీ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మాలీ సమాజం జనాభా సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల వరకు ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగం, ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడి ఉందని శ్యామ్‌రావు పేర్కొన్నారు. మాలీలకు ఎస్టీ హోదా కల్పించడం వల్ల ఇతర వర్గాలకు నష్టం కలగదని, తమ సమాజం అభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని అన్నారు.

**మాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన శ్యామ్‌రావు.. మాలీ సమాజం కూడా ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున ప్రత్యేకంగా మాలీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. కార్పొరేషన్ ద్వారా విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు.మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మాలీ సమాజంపై ఉందన్నారు. విద్యార్థులు, మేధావులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు సామాజిక న్యాయం అందించేందుకు సమాజం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్టీ హోదా సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకొచ్చి తమ డిమాండ్లను సాధించుకుంటామని శ్యామ్‌రావు స్పష్టం చేశారు.కార్యక్రమంలో మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ, జిల్లా అధ్యక్షుడు వాసు, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, వాంకిడి మండల గౌరవ అధ్యక్షుడు గౌరయ్య, మండల అధ్యక్షుడు బాబూరావు, మండల ప్రధాన కార్యదర్శి జ్యోతిభా, మండల ఉపాధ్యక్షుడు దివాకర్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు నాలుగేళ్లుగా ఎదురుచూపులు


**అధికారుల అలసత్వంపై హిందూ సంఘాల ఆగ్రహం**



**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలో హిందూ స్వరాజ్య స్థాపకుడు, సనాతన ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై నాలు గేళ్లుగా పోరాటం కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు అనుమతులు మంజూరు కాకపోవడంపై హిందూ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివాజీ విగ్రహ సాధన సమితి, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటుకు పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. 2022 ఫిబ్రవరి నుంచి 2023 అక్టోబర్ వరకు, అలాగే 2024 ఆగస్టు వరకు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులను కలిసి విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరినట్లు పేర్కొన్నారు. 2024 ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కూడా కలిసి విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇప్పించాలని సాధన సమితి సభ్యులు, కర్ణకంటి రవీందర్ తదితరులు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి ఎక్స్ రోడ్డు, లక్ష్మీ టాకీస్ ఎక్స్ రోడ్డు లేదా లక్ష్మీ థియేటర్ చౌరస్తా ఐలాండ్‌లోపల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. దీనిపై మున్సిపల్, విద్యుత్, పోలీస్, ఆర్అండ్‌బీ శాఖలకు చెందిన అధికారులు స్వయంగా ఆయా ప్రాంతాలను పరిశీలించి, కొలతలు, సర్వేలు నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు అనుమతులు మంజూరు కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని హిందూ సంఘాల నాయకులు ఆరోపించారు. మంచిర్యాల పట్టణంలో వివిధ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో భారతదేశ చరిత్రలో విశిష్ట స్థానం కలిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి మాత్రం కనీసం ఆరు అడుగుల స్థలం కేటాయించకపోవడం పట్ల వారు ప్రశ్నిస్తున్నారు. శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్‌తో పాటు కొమురం భీమ్, జ్యోతిరావు బాపూలే, ఏపీజే అబ్దుల్ కలాం, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సర్వాయి పాపన్న గౌడ్ తదితర మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ శివాజీ విగ్రహం విషయంలో మాత్రం స్పష్టత లేకపోవడం బాధాకరమని అన్నారు . యువతకు స్ఫూర్తిదాతగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుపై పాలకులు, అధికారులు స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో స్థానిక ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు స్పందించి అనుకూలమైన స్థలాన్ని కేటాయించి, అవసరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని శివాజీ విగ్రహ సాధన సమితి, హిందూ ఉత్సవ సమితి నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**జిల్లా మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ శాహబుద్దీన్**




**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ శాహబుద్దీన్ తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కనీస మద్దతు ధరలను నిర్ణయించిందని తెలిపారు వానాకాలం 2026--27 సీజన్‌లో రైతులు పండించే వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరలను గమనించి, తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని జిల్లా మార్కెటింగ్ అధికారి తెలిపారు .

# పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యం

**: ఆత్రం సుగుణక్క**

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి**




**ఆసిఫాబాద్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి** పేద, నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం గణేష్‌పూర్ గ్రామంలో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్లను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల దంపతులను అభినందించి నూతన వస్త్రాలను అందజేశారు. నూతన ఇళ్లలో లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి కొద్దిసేపు గడిపి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు సొంత గూడు కల్పిస్తున్నామని సుగుణక్క పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గురునులే మెంగాజి, మాజీ అధ్యక్షుడు గురునులే నారాయణ, డీసీసీ ఉపాధ్యక్షులు తారీఖ్, భీమ్‌రావు, సెల్వట్కర్ పెంట్బు, కడప మారుతి, సామల రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డికొండ మహేష్, టౌన్ అధ్యక్షుడు ధన్వల్కర్ కమలేష్, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# తమ సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు సిద్ధం అవుతున్న ఆటో డ్రైవర్లు

**ఈ నెల 24 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమని వెల్లడి**

**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తమ సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఆటో డ్రైవర్లు (యూనియన్ ) ప్రకటించారు. ఎన్నికల ముందు ఒక మాట.. గెలిచిన తర్వాత మరో మాట అన్నట్లుగా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తూ ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోవడం లేదని మంచిర్యాల జిల్లా ఐకాస ఆధ్వర్యంలోని ఆటో డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల సంఖ్య తగ్గిపోవడంతో ఆటోలు నడిపి కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. మరోవైపు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు, ఫైనాన్స్ భారం, మరమ్మతులు, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, చలాన్లు తదితర ఖర్చులతో ఆటో డ్రైవర్ల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని తెలిపారు. ఎన్నికల ముందు ఆటో డ్రైవర్ల ఆటోల్లో తిరుగుతూ, ఆటో స్టాండ్లకు వచ్చి వారితో కలిసి టీ తాగుతూ, వారి సమస్యలు వింటూ, "మీకు ఏ సమస్య వచ్చినా మేము పరిష్కరిస్తాం.. మమ్మల్ని గెలిపించండి" అంటూ ఓట్లు అడిగిన ప్రజాప్రతినిధులు, గెలిచిన తర్వాత అదే ఆటో డ్రైవర్లు తమ సమస్యలు చెప్పుకోవడానికి వస్తే కనీసం రెండు, మూడు, పది నిమిషాలు కూడా సమయం కేటాయించకపోవడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లు గుర్తుకు వస్తారని, ఎన్నికల తర్వాత సమస్యలు చెప్పుకుంటే ఎందుకు చిరాకు పడుతున్నారని నిలదీశారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినప్పటికీ సరైన స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. అలాగే 19న మందమర్రి పాలచెట్టు వద్ద కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్ కార్యక్రమం సందర్భంగా ప్రజాప్రతినిధులను కలిసి ఆటో డ్రైవర్ల సమస్యలను వివరించి వినతిపత్రం అందించేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఎంపీని కలిసిన సమయంలో కూడా రెండు నిమిషాలు ఓపికగా సమస్యలు వినకుండా చిరాకుగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి వెళ్లిపోవడం బాధాకరమని అన్నారు. అదే సమయంలో మంత్రిని కలిసి సమస్యలు వివరించే ప్రయత్నం చేసినప్పుడు కూడా ఆటో డ్రైవర్ల బాధను అర్థం చేసుకుని భరోసా ఇవ్వాల్సింది పోయి చిరాకుగా వ్యవహరించారని ఆరోపించారు. సమస్యలు చెప్పేందుకు ప్రయత్నించిన వారిని దెబ్బతీసే విధంగా మాట్లాడటంతో పాటు "ఒక్కరు మాత్రమే మాట్లాడండి" అంటూ చుట్టూ ఉన్న బలగం, పోలీసు బలగం ద్వారా భయపెట్టే ధోరణిలో వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజాప్రతినిధులను ప్రశ్నించడం నేరం కాదని, తమ సమస్యలను చెప్పుకోవడం ఆటో డ్రైవర్ల హక్కు అని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లు ఎవరి దయాదాక్షిణ్యాలు కోరడం లేదని, తమ హక్కులను, ప్రభుత్వం ఇచ్చిన హామీలను మాత్రమే అడుగుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేవలం మాటలు, హామీలు, కాలయాపనతో ఆటో డ్రైవర్లను మభ్యపెట్టే రోజులు పోయాయని హెచ్చరించారు. ఈ నెల 23వ తేదీలోగా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, హామీల అమలుకు సంబంధించిన జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 23వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు రోడ్డెక్కకుండా నిరవధిక సమ్మె చేపట్టి, ఆటో డ్రైవర్ల ఐక్యత, శక్తి, సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. ఇది ఎవరికీ వ్యతిరేకంగా వ్యక్తిగత పోరాటం కాదని, ఆటో డ్రైవర్ల జీవనోపాధి, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం చేపడుతున్న పోరాటమని తెలిపారు. "మాట ఇచ్చారు.. ఇప్పుడు నిలబెట్టుకోవాలి. హామీలు అమలు చేయాలి.. జీవోలు విడుదల చేయాలి. 23 నుంచి నిరవధిక సమ్మె చేపడతాం" అని స్పష్టం చేశారు. అయితే ఆటో డ్రైవర్లు ఈ నెల 23 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెకు ప్రతిపక్ష పార్టీలైన భారతీయ జనతా పార్టీ, బీఆర్ఎస్‌తో పాటు కమ్యూనిస్టు పార్టీలైన సీపీఐ, సీపీఎం మద్దతు ఎలా ఉండబోతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆటో డ్రైవర్ల సమస్యలపై ఆయా పార్టీలు ఏ మేరకు స్పందిస్తాయి? సమ్మెకు ప్రత్యక్షంగా మద్దతు ఇస్తాయా? ఆందోళనలో పాల్గొంటాయా? లేక ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే స్థాయిలో తమ మద్దతును ప్రకటిస్తాయా? అన్నదానిపై అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆటో డ్రైవర్ల సమ్మెకు ప్రతిపక్షాల మద్దతు ఎలా ఉంటుందన్నదే ఇప్పుడు అసలు ట్విస్ట్‌గా మారింది.



# పంతం నీదా నాదా సై!పార్టీలో వర్గ పోరు!

**మంచిర్యాల ఆగస్టు20(ప్రజాజ్యోతి)**మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయాల్లో మరోసారి అంతర్గత సమీకరణాలపై చర్చ మొదలైంది.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్‌రావుకు సన్నిహితుడిగా గుర్తింపు పొందిన జగన్ మోహన్‌రావు..చెన్నూరు ఎమ్మెల్యే,మంత్రి వివేక్ వెంకటస్వామి తండ్రి కాకా వెంకటస్వామి విగ్రహానికి రైల్వేస్టేషన్ ఆవరణలో పాలాభిషేకం చేసి పూలమాల వేయడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఊహాగానాలు మొదలయ్యాయి.ఇప్పటివరకు ప్రేమసాగర్‌రావు వర్గంలో కీలకంగా కనిపించిన జగన్ మోహన్‌రావు.. మంత్రి వివేక్ కుటుంబానికి చెందిన కార్యక్రమంలో పాల్గొనడం వెనుక రాజకీయ ఉద్దేశం ఉందా? లేక ఇది కేవలం కాకా వెంకటస్వామిపై ఉన్న గౌరవంతో చేసిన కార్యక్రమమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ ఈఒక్క ఘటనతోనే ఆయన రాజకీయ వైఖరి మారిందని నిర్ధారించడం తొందరపాటే అయినప్పటికీ..మంచిర్యాల కాంగ్రెస్‌లో మాత్రం దీనిపై చర్చ జోరందుకుంది.2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో రాజకీయ సమీకరణాలు గణనీయంగా మారాయి.మంచిర్యాల నుంచి ప్రేమసాగర్‌రావు ఎమ్మెల్యేగా, చెన్నూరు నుంచి వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టారు.దీంతో ఇద్దరూ అధికార పార్టీలో కీలక నేతలుగా ఎదిగారు.అదే సమయంలో జిల్లా స్థాయిలో నాయకత్వం, పదవులు,పార్టీపై ప్రభావం వంటి అంశాల చుట్టూ వేర్వేరు వర్గాల మధ్య పోటీ ఉందనే చర్చ అప్పటి నుంచి కొనసాగుతోంది.కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో స్థానిక నాయకత్వం పార్టీ కోసం పనిచేసి క్యాడర్‌ను బలోపేతం చేసిందని ప్రేమసాగర్‌రావు వర్గం చెబుతోంది.మరోవైపు అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా రాజకీయాల్లో తన ప్రభావాన్ని విస్తరిస్తున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. డీసీసీ అధ్యక్ష పదవి సహా జిల్లా స్థాయి రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలను కూడా కొందరు ఇదే కోణంలో చూస్తున్నారు. ఇటీవల మంచిర్యాలలో జరిగిన కాంగ్రెస్ నాయకుల సమావేశం కూడా పార్టీ వర్గాల్లో చర్చకు దారితీసినట్లు సమాచారం.పార్టీతో పాటు తన వెంట ఉన్న నాయకులు సమన్వయంతో ముందుకు



సాగాలని స్థానిక నాయకత్వం సూచించినట్లు ప్రచారం జరుగుతోంది.పార్టీ సమావేశంలో అసలు ఏం చర్చించారనే విషయంపై అధికారిక వివరాలు బయటకు రాలేదు.ఇలాంటి పరిస్థితుల్లో జగన్ మోహన్‌రావు కాకా వెంకటస్వామి విగ్రహానికి పాలాభిషేకం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఇది కేవలం ఒక నివాళి కార్యక్రమమే అయితే వివాదానికి తావుండకపోవచ్చు. కానీ ఇప్పటికే నాయకుల మధ్య రాజకీయ సమీకరణాలపై చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో దానికి రాజకీయ రంగు పులుముకుంది. మంచిర్యాల కాంగ్రెస్‌లో ఇప్పుడు అసలు ప్రశ్న ఒక్కటే.. నాయకుల మధ్య ఉన్న విభేదాలు కేవలం రాజకీయ పోటీ వరకే పరిమితమవుతాయా? లేక భవిష్యత్తులో స్పష్టమైన వర్గాలుగా మారతాయా? అన్నదే. ఒకవైపు స్థానిక ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పార్టీని నడిపిస్తుండగా.. మరోవైపు మంత్రి వర్గం జిల్లా రాజకీయాల్లో తన ప్రభావాన్ని పెంచుకుంటున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో పరిణామాలు ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్ఠానం మాత్రం స్థానిక స్థాయిలో నాయకుల మధ్య సమన్వయం కాపాడాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత ప్రతిష్టలు,వర్గ ప్రయోజనాలు పార్టీ ప్రయోజనాల కంటే ముందుకు వస్తే దాని ప్రభావం చివరకు కార్యకర్తలపైనే పడుతుంది.జగన్ మోహన్‌రావు తాజా అడుగు నిజంగా కొత్త రాజకీయ మలుపుకు సంకేతమా.. లేక ఒక సాధారణ నివాళి కార్యక్రమమా అనేది కాలమే తేల్చాలి.కానీ ఒక్క విషయం మాత్రం స్పష్టం మంచిర్యాల కాంగ్రెస్‌లో అంతర్గత సమీకరణాలపై చర్చకు ఈ ఘటన మరోసారి తెరతీసింది.

## లంబాడి తండా- డి గ్రామం లో నేను సైతంలో బాగాంగ నాలుగు సి సి కెమెరాలు ఎర్పాటు..



**కాసిపెట ,ఆగస్టు ,20 (ప్రజాజ్యోతి) :** కాసిపేట మండలంలోని లంబాడి తాండా –డి గ్రామమ్ లో నేను సైతశీ కార్యక్రమంలో భాగంగా నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అజ్మీరా తిరుపతి ఈ కార్యక్రమంలో దేవాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ గంగారాం పాల్గోని, ప్రజ భద్రతకు సి సి కెమెరాలు ఎంతో కీలకమ ని అన్నారు.సిసి కెమెరా లూ ఎర్పాటు చేసినందుకు అజ్మీరా తిరుపతి ని ఎస్ ఐ దేవాపూర్ ప్రత్యేకశీ గా అభిమానించి సన్మనం చేసారు. ఈ సిసి కెమెరా లు ఎర్పటు చెయ్యాడం వలన నేరస్తులను సులభశీ గా గుర్తిన్నా వచనీ అయన అన్నరు.. ఈ కార్యకర్తలలో కానిస్టేబుల్ గ్రామ యువత, పెద్దలు పాల్గొన్నారు...

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి: సుజాయిత్ ఖాన్



**కెరమెరి ఆగష్టు 20 ప్రజా జ్యోతి** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కెరమెరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుజాయిత్ ఖాన్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించిన దార్శనిక నాయకుడని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ వేసిన పునాదుల ఫలితంగానే భారత్ నేడు సాంకేతిక రంగంలో ప్రపంచస్థాయిలో ముందుకు సాగుతోందని అన్నారు.యువతకు ఆధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానం అందించడంతో పాటు దేశ ప్రగతికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయాలు, దేశాభివృద్ధి కోసం చూపిన మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిడాం జగన్నాథ్, రాథోడ్ రోహిదాస్, గోగర్ల రాజయ్య (ఆత్మ కమిటీ డైరెక్టర్), జాదవ్ ప్రకాష్ (ఆత్మ కమిటీ డైరెక్టర్), కోవా బాదిరావు, మందాడే విశ్వనాథ్, పిట్ల గిడ్డప్ప, నీకురే రావుజీ, చాహకటి లక్ష్మణ్, షేక్ మహమ్మద్, సిడాం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాంపుర లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**తనిఖీలలో 110 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో, 4 కార్లు, స్వాధీనం**

**150 మంది పోలీసు సిబ్బందితో తెల్లవారుజామున విస్తృత తనిఖీలు**

**నంబర్ ప్లేట్ లేని, ఫేక్ నంబర్ ప్లేట్ కలిగిన 15 బైక్స్ స్వాధీనం**

**గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, మట్కాలాంటి చట్టవ్యతిరేక కార్యక లాపాలపై హెచ్చరిక ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి, హెల్మెట్ ధరించాలి ఉట్నూర్ ఏఎస్పీ రూత్విక్ సాయి కొట్టే ఐపీఎస్**

**ఇచ్చోడ రూరల్, ఆగష్టు20,( ప్రజా జ్యోతి )** జిల్లాలో శాంతిభద్రతల పరి రక్షణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాలని యంత్రణ, ప్రజలతో పోలీసుల అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా గురువారం ఇచ్చోడ మండలంలోని ఇస్లాంపుర గ్రామంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశా లు మేరకు కమ్యూనిటీ కాం టాక్ట్ కార్యక్రమాన్ని గురువా రం తెల్లవారు జామున నుండి నిర్వహించినట్లు ఉట్నూ ర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గంట ల నుంచే సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 110 ద్విచక్ర వాహ నాలు, 1 ఆటో, 4 కార్, స్వాధీనం చేసుకున్నారు. ఫేక్ నెంబర్ ప్లేట్లు అమర్చిన 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లా డుతూ జిల్లాలో అసాంఘిక, చట్టవ్యతిరేక కా ర్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ముఖ్యంగా గంజా యి నిర్మూలనకు జి ల్లా పోలీసులు ప్రత్యేక ప్రా ధాన్యత ఇస్తున్నారని, గం జాయి సేవించడం, నిల్వ ఉంచడం, రవాణా చేయడం, సరఫరా చేయడం లే దా విక్రయించడం వంటి చ ర్యలకు పాల్పడిన వారిపై కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం



చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ రాయితీ (పిడిఎస్) బియ్యాన్ని కొనుగోలు చేయడం, నిల్వచేయడం, విక్రయించడం లేదా అక్రమంగా తరలించ దం నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సీసీటీ వీ కెమెరాల ప్రాధాన్యత తెలియ జేస్తు కాలనీ మొత్తం కలిసికట్టుగా సిసిటీవీ కెమె రాలను ఏర్పాటు చేసుకోవా లని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిరదం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడవద్దని తెలిపారు, నిబంధనలు ఉల్లంఘించి న కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి కమతం ఇంద్ర వర్ధన్, సిఐలు సిహెచ్ రమేష్, కె నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి. మురళి, ఎన్ చంద్రశేఖర్, ఎస్సైలు, రిజర్వ్ సిబ్బంది, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘాతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 13 మందిపై కేసులు..పోకిరీలకు కౌన్సెలింగ్

**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రజలకు ప్రశాంతమైన, సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణం, నస్పూర్, శ్రీరాంపూర్ ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక డ్రోన్ నిఘా ఆపరేషన్ నిర్వహించారు. మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రత్యేక నిఘాలో పాఠశాలలు, బాలికల వసతి గృహాలు, కళాశాలల పరిసరాలు, గోదావరి నది తీర ప్రాంతాలు, మైదానాలు తదితర ప్రాంతాలను డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించారు. రాజీవ్‌నగర్‌లోని గర్ల్స్ మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ పరిసర ప్రాంతాలు, ఎఫ్‌సీఐ గోదాం ప్రాంతం, కాలేజీ రోడ్డు, గోదావరి నది తీర ప్రాంతాలతో పాటు మంచిర్యాల, నస్పూర్, శ్రీరాంపూర్ పరిధిలోని మైదానాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా కొనసాగించారు. డ్రోన్ విజువల్స్ ఆధారంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 13 మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. ఈవ్‌టీజింగ్, అనుమానాస్పదంగా సంచరించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, బాలికల వసతి గృహాలు, మహిళలు, విద్యార్థినులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడటం, మహిళలు, బాలికలను వేధించడం, వెంబడించడం వంటి చర్యలను పోలీసులు ఏమాత్రం సహించబోరని హెచ్చరించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, అసభ్యంగా ప్రవర్తించడం, గొడవలకు పాల్పడటం, మహిళలు, విద్యార్థినులను వేధించడం వంటి చర్యలకు



పాల్పడితే కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే ఎలాంటి ఉపేక్ష ఉండదని డీసీపీ స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు పోలీసుల నిఘా నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణంతో పాటు నస్పూర్, శ్రీరాంపూర్ పరిధిలోని సున్నిత ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, బాలికల వసతి గృహాల పరిసరాలు, నదీతీర ప్రాంతాలు మైదానాల్లో ప్రత్యేక డ్రోన్ నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రత, మహిళలు, విద్యార్థినుల రక్షణ విషయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తారని డీసీపీ ఎ.భాస్కర్ తెలిపారు. డ్రోన్ నిఘా ద్వారా అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామన్నారు. ఈ ప్రత్యేక డ్రోన్ నిఘా కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుకుంట గ్రామ రైతులకు న్యాయం జరిగే వరకు బీ ఆ ర్ ఎస్ అండగా పోరాటం

## మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 20,( ప్రజా జ్యోతి )** ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో భూములు కోల్పోతున్న రై తులకు న్యాయం జరిగే వర కూ రైతులకు అండగా ఉండి పోరాడుతామని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీజిల్లా నాయకులు జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ ఎయి ర్ పోర్ట్ నిర్మాణానికి సంబం ధించిన డీపీఆర్ లో మార్పులు చేస్తూ స్థానిక రైతులకు తీవ్ర అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని అనుకుంటా గ్రామ రైతులు, గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం శాంతి నగర్ లోని మాజీ మంత్రి జోగు రా మన్న నివాసానికి చేరుకున్న గ్రామస్తులు ఆయనను కలిసి తమ సమస్యలను వివరించి, న్యాయం చేయాలని విన్నవించారు. గ్రామస్తు లంతా కలిసి ఏయిర్పోర్ట్ నిర్మా ణం పై రైతులకు న్యాయం జరిగేలా చూడాలని జోగు రామన్నకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా అనుకుంటా గ్రామ స్తులను అయోమయం, ఆందోళనకు గురిచేయడం సరి కాదన్నారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ అనుకుంటా రైతులు, గ్రామస్తులకు అన్యా యం జరగకుండా బీఆర్ ఎస్ పార్టీ అండగా నిలు స్తుందని భరోసా ఇచ్చారు. గతంలో కలెక్టర్ హైమద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిం చిన సర్వే, ప్లానింగ్ ప్రకార మే ఎయిర్పోర్ట్ నిర్మాణాని కి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారని తెలిపారు. గతంలో రూపొందించిన ప్రణాళికను పక్కన పెట్టి కొత్తగా అనధికారిక డీపీఆర్ రూపొందించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా ఆదిలా బాద్ పట్టణానికి ఆనుకుని ఉన్న



అనుకుంటా గ్రామం సుమారు 800 ఎకరాల వ్యవసాయ భూములపై ఆధారపడి ఉందని జోగు రామన్న అన్నారు. ఎయిర్‌పోర్ట్ ని ర్మాణానికి అనుకూలంగా ఉన్న భూములు 68 సర్వే నంబర్‌లో ఉన్నప్పటికీ, వాటిపై స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవ డం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. స్వలాభం కోసం డీపీఆర్‌ను మార్చి రైతుల భూములకు నష్టం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై పూర్తి స్థాయిలో వాస్త వాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని జోగురా మన్న అన్నారు. రైతుల ప్ర యోజనాలను పక్కన పెట్టి ఎలాంటి నిర్ణయాలు తీసు కున్నా బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చే శారు. అనుకుంటా గ్రామ రై తులు, గ్రామస్తులకు శాశ్వ త పరిష్కారం లభించే వరకు వారి పక్షాన నిలబడి పో రాడుతామని జోగు రామన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండి దత్తాత్రి, మంచాల మల్లయ్య, కదదరపు అశోక్, రావుల రమేష్, ఆవేకం భూమయ్య, మోహిన్, రావుల సోమన్న, జక్కుల సత్యనారాయణ, బండి సాగర్, దూద రాజేశ్వర్, ముఖ్యర శ్రీను, కమిటీ రమేష్, సలీం తదితరులు పాల్గొ న్నారు.

## కేసీఆర్‌ను కలిసేందుకు 274 కి.మీ. పాదయాత్ర

### అభిమానులను ఆప్యాయంగా పలకరించిన కేసీఆర్



**ఆసిఫాబాద్ ఆగష్టు 20 ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలుసుకోవాలనే అభిమానంతో వాంకిడి మండల కేంద్రానికి చెందిన జాడే తిరుపతి, దుర్గం శంకర్ చేపట్టిన 274 కిలోమీటర్ల పాదయాత్ర గురువారం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి చేరుకుంది. ఉదయం 10 గంటలకు వారు ఎర్రవెల్లికి చేరుకున్నారు. తిరుపతి, శంకర్ పాదయాత్రగా వస్తున్న విషయం ముందుగానే తెలుసుకున్న కేసీఆర్.. వారి కోసం ప్రత్యేకంగా ఓ గదిని ఏర్పాటు చేయించారు. సుదూరం నుంచి వచ్చినందున విశ్రాంతి తీసుకుని భోజనం చేసిన తర్వాత తనను కలవాలని సూచించారు. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు వారు కేసీఆర్‌ను కలిశారు. కేసీఆర్‌ను చూడగానే ఇద్దరూ భావోద్వేగానికి గురై ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారితో సుమారు 30 నిమిషాల పాటు మాట్లాడారు. వాంకిడి మండలం, ఆసిఫాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అభిమానంతో ఇంతదూరం పాదయాత్రగా వచ్చిన వారిని అభినందించారు. అనంతరం తిరుపతి, శంకర్‌లను సన్మానించిన కేసీఆర్.. తన సొంత ఇన్నోవా వాహనంలో వారిని స్వగ్రామానికి పంపించారు. తమ అభిమాన నేతను కలుసుకోవాలనే లక్ష్యంతో చేపట్టిన పాదయాత్ర సఫలమైందని వారు ఆనందం వ్యక్తం చేశారు

## ఇచ్చోడ లో ఘణంగారాజీవ్ గాంధీ 82 జయంతి వేడుక



**ఇచ్చోడ, ఆగష్టు 20, (ప్రజా జ్యోతి )** ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు కల్లెం నారాయ ణ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జ యంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటాని కి పూలమాల వేసి ఘణంగా నివాళు లు అర్పించారు. అ నంతరం కేక్ కట్ చేసి మిఠా యిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికా ర ప్రతినిధి కుమరం కోటేశ్వ ర్ మాట్లాడుతూ రాజీవ్ గాం ధీ దేశ యువతకు నూతన దిశానిర్దేశం చేసిన దార్శనిక నాయకుడని, దేశంలో సాం కేతిక విప్లవానికి బలమైన పునాది వేశారని అన్నారు. 18 సంవత్సరాలకే యువ తకు ఓటు హక్కు కల్పించ డం ద్వారా ప్రజాస్వామ్యం లో యువత భాగస్వామ్యా న్ని పెంచిన ఘనత రాజీవ్ గాంధీ దేనని పేర్కొన్నారు. ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో 18. సంవత్సరా లు నిండిన యువతి, యు వకులకు ఫామ్ సిక్స్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ విభాగం జనరల్ సెక్రెటరీ కొత్తూరి లక్ష్మణ్,బో థ్ నియోజవర్గ మైనార్టీ చై ర్మన్ మహమ్మద్ ముస్తఫా, ముక్రా కే సర్పంచ్ జైపాల్, నర్సాపూర్ సర్పంచ్ జుగు న్నత్ యాదవ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నైతం నాగరాజు,మాజీ సెక్రెటరీ చోలే ప్రభాకర్,మాజీ ఉప సర్పంచ్ షేక్ మహబూబ్, వెంకట్ రెడ్డి, కేంద్రె వినాయ క్, మధుకర్, ప్రవీణ్ పటేల్, మజీద్ ఖాన్, షఫీ అహ్మద్, బొజ్జ రవి, షేక్ సాదిక్, రమే ష్, హరి తదితరులు పాల్గొ న్నారు.

# బిల్ పేమెంట్ చుట్టూ చర్చ.. అసలు మతలబేంటి?

**బిల్ సంతకానికి ఉప సర్పంచ్ జాప్యం.. పర్సెంటేజీ డిమాండ్ చేస్తున్నారంటూ ఆరోపణలు**

**వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా చేపట్టిన పనుల బిల్లుపైనే వివాదం**

**విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తేవాలని గ్రామస్థుల డిమాండ్**

**ఆసిఫాబాద్, ఆగస్టు 20 ప్రజాజ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని వాంకిడి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్ చెల్లింపు వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. అర్జుగూడ, అకిని మండోకర్‌వాడ ప్రాంతాల్లో వర్షాకాలంలో ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లుపై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతకాలు ఉన్నప్పటికీ ఉప సర్పంచ్ దీపక్ ముందే సంతకం చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. బిల్ సంతకం విషయంలో జాప్యానికి అసలు కారణమేంటనే ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.

**పర్సెంటేజీ ఇస్తేనే సంతకమా?**


కాంట్రాక్టర్ నుంచి పర్సెంటేజీ ఇస్తేనే బిల్లుపై సంతకం చేస్తానని ఉప సర్పంచ్ చెబుతున్నారంటూ స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు ఇప్పటివరకు అధికారికంగా నిర్ధారణ లేదు. బిల్లుపై సంతకం చేయకుండా నిలిపివేయడానికి పనుల నాణ్యతపై అభ్యంతరాలున్నాయా? బిల్ మొత్తంపై ఏమైనా సందేహాలున్నాయా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**ప్రజా అవసరాల పనులకూ జాప్యమేనా?**

వర్షాకాలంలో ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుండటంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తయిన అనంతరం నిబంధనల ప్రకారం బిల్లులను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలుంటే వాటిని అధికారికంగా నమోదు చేయాలని కోరుతున్నారు. కారణం లేకుండా బిల్లుల చెల్లింపును ఆలస్యం చేయడం వల్ల పనులు చేపట్టిన వారికి ఇబ్బందులు కలుగుతాయని అంటున్నారు.

**పర్సెంటేజీ ఆరోపణలపై అనుమానాలు**





వాంకిడి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనుల బిల్లుల విషయంలో పర్సెంటేజీల డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు గతంలోనూ వినిపించాయని కొందరు స్థానికులు చెబుతున్నారు. సర్పంచ్‌కు 5 శాతం, ఉప సర్పంచ్‌కు 3 శాతం, పంచాయతీ కార్యదర్శికి 2 శాతం చొప్పున ఇవ్వాల్సి వస్తోందని కొందరు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలకూ అధికారిక నిర్ధారణ లేదు. దీంతో ప్రస్తుత బిల్ వ్యవహారంలోనూ పర్సెంటేజీ అంశం ఏమైనా ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**పార్టీ అధిష్ఠానం దృష్టి సారించాలి**

కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్ వద్ద బిల్ సంతకం పెండింగ్‌లో ఉండటంపై కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల విషయంలో ఎలాంటి ఆరోపణలు వచ్చినా పార్టీ పరంగా, అధికారికంగా విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని వారు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఆరోపణలకు ఆధారాలు లేకుంటే ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**రికార్డులు పరిశీలిస్తే వాస్తవాలు**

బిల్ ఏ పనికి సంబంధించినది? పని విలువ ఎంత? వర్క్ ఆర్డర్ ఎప్పుడు జారీ అయింది? పంచాయతీ తీర్మానం ఉందా? పని పూర్తయిన తేదీ ఏమిటి? కొలతల పుస్తకంలో వివరాలు ఎలా ఉన్నాయి? బిల్ ఎప్పుడు సమర్పించారు? సర్పంచ్, కార్యదర్శి ఎప్పుడు సంతకాలు చేశారు? ఉప సర్పంచ్ ఎందుకు సంతకం చేయలేదు? తదితర అంశాలను అధికారులు రికార్డుల ఆధారంగా పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**సమగ్ర విచారణకు డిమాండ్**

వాంకిడి గ్రామపంచాయతీలో బిల్ చెల్లింపు వ్యవహారంపై మండల, జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. బిల్ ఎందుకు నిలిచిపోయింది? ఉప సర్పంచ్ సంతకం ఎందుకు చేయలేదు?ప్లబబబ చెల్లింపులో జాప్యానికి కారణమేంటి? పర్సెంటేజీ ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలను అధికారిక రికార్డుల ఆధారంగా తేల్చాలని కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, వాస్తవం లేకపోతే సంబంధిత అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# కెరమెరిలో హైమాస్ట్ లైట్ల వెలుగులు

**హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన సర్పంచ్ ఆనందరావు**

**మరిన్ని ప్రాంతాల్లో లైట్లు ఏర్పాటు చేస్తాం**

**కెరమెరి ఆగస్టు 20 ప్రజా జ్యోతి** కెరమెరి గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గురువారం సర్పంచ్ పెందోర్ ఆనందరావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామపంచాయతీకి 8 హైమాస్ట్ లైట్లు మంజూరైనట్లు తెలిపారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో ఆయా ప్రాంతాలు రాత్రివేళల్లో వెలుగులతో నిండుతాయని, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు లైట్ల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. త్వరలో మరికొన్ని ప్రాంతాల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు..కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతీరాం, ఉప సర్పంచులు శ్రీకాంత్, రిజ్వాన్, నాయకులు కంబాల వినేష్, సెండె నారాయణ, మున్ను, ముజిబ్, రాంచందర్, పెందోర్ శ్రీనివాస్, సలీమ్, ప్రకాష్, మండోర్ మోతీరాం, దత్తు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత మాజీ ప్రధాని భార తరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**ఘన నివాళులు అర్పించిన ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**నూతన ఓటర్ల నమోదు (ఫారం-6) కోసం కాంగ్రెస్ పా ర్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 20 (ప్రజా జ్యోతి)** దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి భారీగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించిన మార్గదర్శి, దివంగత ప్రధా ని, దేశంలో యువతకు ఓటు హక్కు కల్పించిన మహా నీయులు, భారతరత్న స్వర్గీ య రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదిలాబాద్ జి ల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో అత్యంత ఘనంగా ని ర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ నేతల తో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చై ర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. దే శానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలను, సాంకేతిక వి ప్లవాన్ని ఈ సందర్భంగా ని నాదాలు చేస్తూ స్మరించుకు న్నారు. అనంతరం 18 సం వత్సరాలు నిండిన యువ తకు నూతన ఓటర్ల నమో దు (ఫారం-6) ప్రత్యేక డ్రైవ్ ను ప్రారంభించారు. స్వయంగా ఓటరు నమోదు ఫా రాలను నింపి, ఓటు యొక్క ప్రాముఖ్యతను యువతకు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ మాజీ ప్రధా న కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు సా జిద్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ అ ధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి, డీసీసీ ఆఫీస్ ఇన్‌చార్జ్ గౌలి సంజయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా గారు, మాజీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, జన రల్ సెక్రటరీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ విభాగాల అధ్యక్షులు, నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లా నూతన కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 20, (ప్రజా జ్యోతి )** భారత మాజీ ప్రధాని, భార తరత్న స్వర్గీయ రాజీవ్ గాం ధీ జయంతి వేడుకలను ఆ దిలాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సం ఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజర య్యారు.ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన సేవలను, ప్రజా స్వామ్యం, యువత, సాంకేతిక రంగం, గ్రామీణాభివృద్ధి కోసం చేసిన కృషిని నాయ కులు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దేశ ఐక్యత, సమగ్రతను కా పాడుతూ ఆధునిక భారత దేశ నిర్మాణానికి పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువత దేశ భవిష్యత్తుకు కీలక శక్తిగా భావించి వారికి ప్రజాస్వా మ్య ప్రక్రియలో మరింత భా గస్వామ్యం కల్పించేందుకు ఆయన చారిత్రాత్మక నిర్ణ యాలు తీసుకున్నారని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమ యంలో ఓటు హక్కు వయ స్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించే రాజ్యాంగ సవరణ కు మార్గం సుగమం చేశారు. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ మార్పు అమల్లో కి వచ్చి కోట్లాది మంది యు వతకు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం కలిగింది. నేటికీ 18 సంవత్సరాలు నిం డిన భారతీయ పౌరులు ఓ టరుగా నమోదు చేసుకు నే అవకాశం ఉందని అన్నారు. భారతదేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్, సాంకేతిక రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ హయాంలో ప్రత్యే క ప్రాధాన్యత లభించిందని నాయకులు గుర్తుచేశారు. ఆధునిక సాంకేతికతను పరి పాలన, విద్య, సమాచార రంగాల్లో వినియోగించాలనే ఆలోచనతో ఆయన తీ సుకున్న నిర్ణయాలు తరువాతి కాలంలో భారతదేశం స మాచార సాంకేతిక రంగంలో ముందుకు సాగేందుకు దోహదపడ్డాయని అన్నారు. అదేవిధంగా గ్రామీణ భారత దేశంలో ప్రజలకు మరింత అధికార వికేంద్రీకరణ, స్థాని క సంస్థలకు బలం చేకూర్చా లనే లక్ష్యంతో పంచాయ తీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాజీవ్ గాంధీ చేసిన కృషిని నాయకులు ప్రస్తావించారు. పంచాయతీ రాజ్ సంస్థలను రాజ్యాంగబద్ధం చేసే దిశగా ఆయన ప్ర భుత్వం తీసుకున్న చర్యలు తరువాత 73వ రాజ్యాంగ సవరణకు మార్గం సుగమం చేశాయని పేర్కొన్నారు. యువతకు అవకాశాలు, సాంకేతికతకు ప్రాధాన్యత, ప్రజాస్వామ్యాన్ని గ్రామస్థా యికి తీసుకెళ్లడం వంటి అంశాల్లో రాజీవ్ గాంధీ ఆలోచ నలు నేటికీ ప్రాసంగికంగా ఉ న్నాయని



జిల్లా కాంగ్రెస్ నా యకులు అన్నారు. దేశ ని ర్మాణంలో యువతను భాగ స్వామ్యం చేయాలన్న ఆయన దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని యువత ప్రజాస్వామ్య విలు వలను గౌరవిస్తూ దేశ అభి వృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆయన ఆశ యాలను ముందుకు తీసుకె ళ్లడం, దేశ ఐక్యత, లౌకిక విలువలను కాపాడటం ప్ర తి ఒక్కరి బాధ్యత అని అన్నారు.చివరగా రాజీవ్ గాం ధీ సేవలు, త్యాగాలు, ఆశ యాలు నేటి తరానికి ఎల్ల ప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ఆయన జయంతి ప్రతి ఒక్కరిలో నూతన స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షి స్తూ జిల్లా ప్రజలకు రాజీవ్ గాంధీ జయంతి శుభాకాంక్ష లు తెలిపారు. ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ సాజిద్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతి నిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా,ఇచ్చోడ ఆత్మ కమిటీ చైర్మన్ కౌడాలా నా రాయణ, జిల్లా కాంగ్రెస్ ఉ పాధ్యక్షులు సుధాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఆఫీసు ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు అంబకంటి అశోక్, ఎస్సి విభాగం అధ్యక్షులు పరమేశ్వర్, రాష్ట్ర ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు సెద్మకి ఆనం ద్ రావు, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు షాహిద్ అలీ, జిల్లా సేవాదళ్ అధ్య క్షులు మోతిరామ్, జిల్లా కోశాధికారి హిమభిషేక్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్ర టరీలు బండి దేవిదాస్ చారీ, లక్ష్మా రెడ్డి, మల్యాల కరుణాకర్, అక్తర్ అలీ, కన్న ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీలు మీర్జా ఇమ్రాన్ బేగ్, మందాకిని,సిరాజుద్దీన్, ఉయిక అనసూయ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు నాహిద్, జిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేంద్ర, జిల్లా కాంగ్రెస్ ఆది లాబాద్ రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ యాద వ్, మున్సిపల్ కౌన్సిలర్ అన్నపూర్ణ, మల్లయ్య యా దవ్, జీషాన్ , తిరుమని మహేందర్జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు ప్రజాపతినిధులు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆదిలాబాద్ పట్టణ వార్డ్ ప్రెసిడెంట్‌లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూముల సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 20 ,( ప్రజాజ్యోతి ).** భూముల సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న భూముల సర్వేపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తి చేసిన భూముల సర్వే, చేయాల్సిన సర్వే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రెవెన్యూ మ్యాపులు లేని గ్రామాల ఇబ్బందులు తొలగించేందుకు చేపట్టిన సర్వే ను గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులంతా క్షేత్ర స్థాయిలో సర్వేలో పాల్గొనడంతో పాటు, ఉన్నతాధికారులు సర్వే తీరును పర్యవేక్షించాలన్నారు. అధునాతన పరికరాల ద్వారా సర్వే నిర్వహణ సులభంగా, ఖచ్చితత్వంతో



ఉంటుందని అన్నారు. ప్రణాళిక ప్రకారం సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.సర్వే నిర్వహణకు సంబంధించి నూతన ల్యాప్ టాప్ లను అధికారులకు కలెక్టర్ అందజేశారు.అంతకముందు కలెక్టర్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రాంగోపాల్ తో కలిసి ఆర్థిక అక్షరాస్యత అవగాహన, సహాయం, ఆర్థిక అక్షరాస్యత కేంద్రానికి




సంబంధించిన గోడ ప్రతులను డీఈవో భోజన్న, డిపిఆర్వో విష్ణువర్ధన్, అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ దేవీదాస్, ఏడి ల్యాండ్ సర్వే రికార్డ్ నరసింహమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పరికరాల పంపిణీ



**నేరడిగొండ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి** నేరడిగొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన పాఠశాల బ్యాగులు, నోటు పుస్తకాలు మరియు షూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నేరడిగొండ గ్రామ సర్పంచ్ నీలిమ, గ్రామ వి డి సి చైర్మన్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు స్వయం గా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలిమ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని ఆకాంక్షించారు. కళాశాలలో ఉన్న కొన్ని చిన్న చిన్న సమస్యలు తమ దృష్టికి వచ్చా యని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు సంక్షేమ ఫలాలు అందించడం లో సహకరిస్తున్న సర్పంచ్ నీలిమను, వి డి సి చైర్మన్ రవీందర్ రెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ షబానా తరన్నుమ్ మరియు అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ ట్రాక్టర్ వినియోగంపై విమర్శలు

**--కంకర, కట్టెల రవాణాకు పంచాయతీ ట్రాక్టర్**





**నేరడిగొండ ఆగస్ట్ 20 (ప్రజాజ్యోతి):** మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ వినియోగంపై గ్రామంలో చర్చ జరుగుతోంది. పంచాయతీ పారిశుధ్య పనులు, చెత్త సేకరణ, ఇతర ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన ట్రాక్టర్‌ను కంకర, కట్టెల రవాణాకు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. కంకర తరలింపుతో పాటు దుక్కి దున్నేందుకు ఉపయోగించే వ్యవసాయ పరికరాన్ని ట్రాక్టర్‌కు అమర్చి దానిపై కట్టెలను తరలించినట్లు తెలిసింది.పంచాయతీకి చెందిన వాహనాన్ని ఈ విధంగా ఇతర పనులకు వినియోగించ దానికి అనుమతులు ఉన్నాయా...? ఈ రవాణా పంచాయతీ పనుల్లో భాగంగానే చేపట్టారా...? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రజా అవసరాల కోసం కేటాయించిన పంచాయ తీ వాహనాలను నిర్దేశిత పనులకే వినియోగించేలా అధికారులు పర్యవేక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ట్రాక్టర్ వినియోగానికి సంబంధించిన రికార్డులు, ఇంధన ఖర్చులు, చేపట్టిన పనుల వివరాలను సంబంధిత అధికారులు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వాహన వినియోగంలో నిబంధనలు ఉల్లంఘించినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## కథ రచన సృజనాత్మక వికాసానికి స్ఫూర్తి..

**బేల ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కల్పించిన రచయిత బోరి మురళీధర్**



**అదిలాబాద్ టౌన్, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి )**పిల్లల్లో సృజనాత్మక వికాసానికి కథారచన ఎంతో దోహదం చేస్తుందని ప్రముఖ కథా రచయిత బోరి మురళీధర్ అన్నారు. గురువారం నాడు బేల ఉన్నత పాఠశాలలో తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన కథా రచన కార్యశాలలో ఆయన విద్యార్థులకు కథరచనలపై అవగాహన కల్పించారు. పిల్లలు తమ చుట్టూ జరుగుతున్న వివిధ సంఘటనలు సన్నివేశాలను నిశితంగా పరిశీలిస్తే దానిని ఒక కథగా మలచవచ్చని తెలిపారు. కథలు పాత్రలలో ఎంపిక నడిపించడం, ముగింపు ఎలా ఉండాలని విషయాల గురించి వివరించారు. కథలు రాయాలంటే పిల్లలు పుస్తకాలు చదవాలని, గ్రంథాలయాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఇందులో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 75 మంది విద్యార్థులు పాల్గొని కథలు రాసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము కృష్ణ కుమార్, సమన్వయకర్త పోరెడ్డి అశోక్, సాహితీవేత్త మన్నెలియా, రాజేశ్వర్ రావు, వివిధ ఉన్నత పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుకు 23న చలో హైదరాబాద్




**బజార్హత్నూర్ ఆగస్టు 20,(ప్రజా జ్యోతి):** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సీపీఎస్ ను వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ ప్రక్రియ కోసం డిమాండ్ చేస్తూ హైదరాబాద్23న టీఎస్ సి పీఎస్ ఈయూ నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ విజయవంతం చెయ్యాలని టీ ఎస్ సి పి ఎస్ ఈ యూ జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ పిలుపు ఇచ్చారు . గురువారం బజార్హత్నూర్ ఉన్నత పాఠశాలలో చలో హైదరాబాద్ గోడ పత్రికను మండల విద్యాధికారి బి. రాంకిషన్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేసారు. కాంబ్లే విజయ్ కుమార్ మాట్లాడుతూ జీఓ 653 ద్వారా ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం, ఉపాధ్యాయ వర్గాల భవిష్యత్‌లో తీవ్ర అంధకారంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2004 తర్వాత నియమితులైన ఉద్యోగులు, ఉపా ధ్యాయులకు ఉద్యోగ విరమణ చేసినా లేదా అకాల మరణం పొందినా సరైన ఆర్థిక ప్రయోజనాలు అందడం లేదని, ఉద్యోగుల కష్టార్జితాన్ని బహుళ జాతీయ సంస్థల్లో పెట్టుబడిగా పెట్టడం వల్ల వారి వృద్ధాప్యానికి భరోసా లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సీపీఎస్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్ తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు లింగ రెడ్డి, భరత్, విజయ్ శేఖర్, సుకుమార్, సంతోష్, గంగామణి, అనిత, గంగాధర్, అమోల్, గంగారాం, కపిల్, జీవన్, జయవర్ధన్, హరికిరణ్, అభిలాష్, అర్జున్, మూతన్న, సంఘమిత్ర, పరమేశ్వరి అనసూయ, కౌసల్య, పూజ, శ్రీగధరి తదితరులు పాల్గొన్నారు..

## ఆదిలాబాద్ కాంగ్రెస్ లో వర్గ విభేదాలపై అధిష్టానం సీరి యస్

**ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ స భ్యుడు సంజయ్‌కు షోకాజ్ నోటీసులు**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 20 (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లాలో నెలకొ న్న వర్గ విభేదాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోం ది.ఇటీవల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో జరిగిన పి ఎసి సమావేశంలో రెండు వర్గాలు బాహా బాహికి దిగాయి. ఏఐసిసి కార్యదర్శి, రా ష్ట్ర పరిశీలకులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సమక్షంలో ఈ ఘటన జరగ డం సంచలనం రేకె త్తించింది. ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చా ర్జ్ కంది శ్రీనివా స్ రెడ్డి, ఆదిలాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స భ్యుడు సంజయ్ లు సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ సంజీవ్ రెడ్డి పైకి పరుశ జాలంతో బూతులు తిట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా పరిగణించింది. టీపీసీసీ క్రమశిక్షణ చర్యల కమిటీ ఈ మేరకు ఇ రువురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 17న ఉట్నూర్‌లో జరిగిన పిఏసి సమావేశంలో పార్టీ నాయకత్వంపై అభ్యం తరకరమైన, అసభ్యకరమై న పదజా లం ఉపయోగించడం, సమావేశానికి అంతరాయం కలిగించడం, సీనియర్ నాయకుల సంయమాన్ని గౌర వించకపోవడం వంటి అంశాలపై వివరణ కోరుతూ ఈ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది. నోటీసులు అందుకున్న ఇరువురు నేతలు కంది శ్రీనివాస్ రెడ్డి, సంజయ్‌లు మూడు రోజుల్లోగా లిఖి తపూర్వక వివరణ ఇవ్వాలని క్రమశిక్షణ చర్యల కమిటీ ఆదేశించింది.

## ఆరోగ్య సాయుధం యోగ...



**బోథ్,ఆగస్టు20(ప్రజా జ్యోతి):** ఆరోగ్య పాఠశాల 3.0 కార్యక్రమం లో భాగంగా బోథ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయుష్ యోగా శిక్షకురాలు మునిగెల యోగిత ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలు, ముద్రలను వేయించారు. ఈ సందర్భం గా యోగిత మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో యోగాకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్యార్థులు టెలివిజన్, చరవాణికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వాటికి కొంత దూరంగా ఉండి ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఆత్మవి శ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతా యని తెలిపారు. యోగాభ్యాసం తో విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు.చిన్నచిన్న సమస్యలకు ఆత్మవిశ్వాసా న్ని కోల్పోయి తీవ్రనిర్ణయాలకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయని, అలాంటి ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉండేందుకు యోగా ఎంతో దోహదపడు తుందని చెప్పారు. యోగా ద్వారా మనసుపై నియంత్రణ పెరిగి ఏకాగ్రత, ప్రశాంతత పెంపొందుతాయని వివరించారు.ఆరోగ్య పాఠశాల 3.0లో భాగంగా ఈసారి కాగ్నిటివ్ ముద్రలను కొత్తగా చేర్చినట్లు యోగిత తెలిపారు. ముద్రలను ప్రతిరోజూ సాధన చేయడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మెరుగుపడటంతో పాటు విద్యార్థుల్లో నూతన ఉత్తేజం కలుగుతుందని చెప్పారు. ప్రతిరోజూ ఉదయం పాఠశాల అసెంబ్లీలో యోగా, ముద్రలను సాధన చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుత వాతావరణ మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధు లు వచ్చే అవకాశం ఉన్నందున, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ తరగతుల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ రాథోడ్ వనిత అధ్యాపక బృందం, పిటి విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మణ చాంద లో ఉచిత కంటి వైద్య శిబిరం




**లక్ష్మణ చాంద ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన నాగుల లింబ గౌడ్ సతీమణి లావణ్య జన్మ దినం సందర్భంగా లక్ష్మణ చాంద గ్రామపంచాయతీలో గురువారం రోజున ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించుకున్నవారు 175 మంది, వారిలో మోతే బిందు ఉన్నవారు 48 మంది, 8మంది పి టి జి మాంస ఆపరేషన్ 119 మందికి కళ్ళజోళ్ళు అవసరమని వైద్యులు తెలిపారు. శిబిరానికి మంచి స్పందన వచ్చిందని మాకు ఎంతో ఆనందంగా ఉందని లింబ గౌడ్ దంపతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సేవలందించిన ఎల్వి ప్రసాద్ ముధోల్ వైద్య సిబ్బందికిన వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్లాట్ విక్రయంలో మోసం.. ముగ్గురిపై కేసు, ఒకరి అరెస్ట్

**మరో నిందితుడు పరారీ లో..**

**ఇంకొకరిపై పీటీ వారెంట్ దా ఖలు చేయనున్నపోలీసులు**

**మావల ఎస్‌హెచ్‌ఓ బీడీ ప్రేమ్ కుమార్**

**మావల, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి )**మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్లాట్ విక్రయం పేరుతో మోసానికి పాల్పడిన కేసు లో ప్రధాన నిందితుడిని అరె స్ట్ చేసినట్లు మావల ఎస్ హెచ్ ఓ బీడీ ప్రేమ్ కుమార్ తెలిపారు. బట్టిసవర్గావ్ గ్రా మానికి చెందిన బాధితుడు 2022లో సర్వే నంబర్ 94/ 1 లోని ప్లాట్ నంబర్ 9ను నిందితుడు అగుమల్లయ్య తదితరుల వద్ద కొనుగోలు చేశాడు. అనంతరం ప్లాట్‌లోని కొంత భాగం సర్వే నంబర్ 94/2 లోకి వస్తున్నట్లు గుర్తించి బాధితుడు నిందితులను ప్రశ్నించగా, సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఫిర్యా దులో పేర్కొన్నారు. దీంతో మావల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 59 2/2025, సెక్షన్ 420, 34 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా నింది తుడు అగు మల్లయ్య ఏ మల్లయ్య (42)ను ఆగస్టు 20న అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పదిరె పోతారెడ్డి (75) పరారీలో ఉన్నాడు. ఇ దే కేసులో నిందితుడిగా ఉ న్న నల్ల గణపత్ రెడ్డి (68) ప్రస్తుతం మరో కేసులో జిల్లా జైలులో ఉండగా, అతనిపై పీటీ వారెంట్ దాఖలు చేయ నున్నట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపా రు. ప్రజలు స్థలాలు, ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత పత్రాలు, హద్దులు, అనుమతులు తదితరాలను పూర్తిగా పరిశీలించు కో వాలని సూచించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**లక్ష్మణ చాంద ఆగస్టు 20(ప్రజా జ్యోతి)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని గురువారం రోజున మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చేసినటు వంటి సేవలను కొనియాడుతూ వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి సభ్యులు నారా గౌడ్,అద్యక్షులు రమణాగౌడ్, వేణుగోపాల్ గౌడ్, గంగాధర్ గౌడ్, బాబుగౌడ్, అంజాగౌడ్, రవిందర్ గౌడ్, విఠల్ గౌడ్, రంజిత్ గౌడ్, రామగౌడ్, సాయికుమార్, శ్రీకాంత్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

## నిధుల మంజూరి కోసం వినతి పత్రం అందజేత



**లక్ష్మణ చాంద, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో లక్ష్మణ చాంద మండల నాయకులు హైదరాబాద్ లోని దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ హనుమంతరావు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.లక్ష్మణ చందా మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ ఆలయ ప్రహరీ గోడకు సంబంధించి 14 లక్షల రూపాయలు, మునుపెల్లి గణపతి మందిరానికి ఫ్లోరింగ్ మరియు ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి 15 లక్షలు, పారుపల్లి శ్రీకృష్ణ ఆశ్రమ ప్రహరి గోడ కి 23 లక్షలు, బాబాపూర్ మల్లన్న స్వామి ఆలయానికి 4 లక్షల రూపాయలు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. దీనికి సానుకూలంగా స్పందించిన దేవదాయ శాఖ కమిషనర్ త్వరలోనే నిధుల మంజూరు కి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామిరెడ్డి, లక్ష్మణ చాంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంద్ర నరేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు అబ్బడి ప్రతాపరెడ్డి, సిరిపురం నాగేష్, బిట్లింగ్ రజనీకాంత్, గురాల లింగారెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు అస్గర్, ఠాకూర్ కిరణ్, తునికి నారాయణ, భీమేష్ ,సిరిపురం ఆనంద్ , మంగళ్ పెల్లి గంగాధర్, ఆలుగొట్టు నరేష్ గొల్ల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో మాజీ ప్రధాని స్వర్గీయరాజీవ్ గాంధీ జయంతి (సద్భావనా దివస్) వేడుకలు



**ఖానాపూర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి )**భారత మాజీ ప్రధాని, నవభారత డిజిటల్ ప్రేరణ కర్త స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'సద్భావనా దివస్' కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ "కేవలం 40 ఏళ్ల వయస్సు లోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ టెలికాం, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేశారన్నారు నవోదయ విద్యాలయాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన ఘనత ఆయనదే" అని కొనియాడారు. దేశంలో శాంతి, మత సామరస్యం సమగ్రతను కాపాడుకోవాలని, రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు జంగిలి శంకర్ గొర్రె గంగాధర్ తో పాటు పలువురు జిల్లా నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## ఆధునిక భారతావనికి దారి చూపిన దార్శనికుడు



**బోథ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఆధునిక భారత వనికి దారి చూపిన దార్శనికుడని, యువతకు ప్రాధాన్యతనిస్తూ, సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ముందుకు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.దేశ అభివృద్ధి, ఐక్యత, ఆధునికత కోసం నిరంతరం కృషి చేసిన మహానేతగా ఆయన సేవలను స్మరించుకున్నారు. భారత భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందిఅని విశ్వసించిన గొప్ప నాయకుడిగా రాజీవ్ గాంధీ అని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ధన్నూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లను తొలగిస్తూ దుకాణ యజమానులకు జరిమానా



**లక్ష్మణ చాంద ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వాతావరణానికి కాలుష్యం చేసే ప్లాస్టిక్ కవర్లను గురువారం రోజున సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను దుకాణ యజమానుదారుల నుండి సోధా చేసి తొలగించి, దుకాణదారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నసీరుద్దీన్, పంచాయతీ కార్యదర్ సుధాకర్ గ్రామ పంచాయతీ సిబ్బంది అక్బర్ తదితరులు ఉన్నారు.

## సిరికొండ మండల కేంద్రానికి రానున్న మాజీ ఎంపీ సోయం బాపూరావు



**సిరికొండ, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి )**అదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలో పలు సమస్యల గురించి తెలుసుకో వడానికి మాజీ ఎంపీ సోయం బాపూరావు శుక్రవారం నాడు మండల కేంద్రానికి వస్తున్నట్లు సిరికొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపీ మండల కేంద్రానికి వస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు అందరూ అందుబాటులో ఉండాలని అన్నారు.

## పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక

### జిల్లా అధ్యక్షులు బూర ఉమాశంకర్



**ఖానాపూర్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పదవ పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక ఈనెల 23 వ తేదీ న పగలు ఒక గంటకు హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రము బాగ్ లింగంపల్లి నందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు బూర ఉమాశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలి కుల బంధువులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

## నేడు వరలక్ష్మీ వ్రతం..భక్తి సంప్రదాయం కుటుంబ సౌభాగ్యానికి ప్రతీక..



**అదిలాబాద్ టౌన్,ఆగస్టు, 20 ( ప్రజా జ్యోతి )** భక్తి, కుటుంబ సౌఖ్యం. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం జరపబడే వరలక్ష్మీ వ్రతం హిందూ మహిళలకు అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటి. ఈ రోజున శ్రీ మహాలక్ష్మీ దేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఐశ్వర్యం, ఆరోగ్యం, సంతానం మరియు కుటుంబ సుఖశాంతులు కలుగుతాయని నమ్మకం. పురాణాల ప్రకారం, మగధ దేశంలో చారుమతి అనే సత్ప్రవర్తన గల మహిళకు మహాలక్ష్మీ దేవి స్వప్నంలో దర్శనమిచ్చి వరలక్ష్మీ వ్రతం ఆచరించమని ఆజ్ఞాపించింది. ఆ ప్రకారం చారుమతి కలశాన్ని ప్రతిష్ఠించి, తోరం కట్టి, కుటుంబ సభ్యులు మరియు ఇరుగు పొరుగు మహిళలతో కలిసి భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని నిర్వహించింది. అనంతరం ఆమె కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శుభసంపదలు వెల్లివిరిశాయి. అప్పటి నుంచి ఈ వ్రతం ఎంతో భక్తితో ఆచరించబడుతోంది. వరలక్ష్మీ వ్రతం కేవలం సంపద కోసం మాత్రమే కాకుండా, కుటుంబ ఐక్యత, పరస్పర ప్రేమ, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని గుర్తు చేసే ఆధ్యాత్మిక సంప్రదాయం కూడా. ఈ సందర్భంగా మహిళలు ఇళ్లను అలంకరించి, ముగ్గులు వేసి, కలశాన్ని లక్ష్మీదేవి స్వరూపంగా భావించి పూజలు నిర్వహిస్తారు. నైవేద్యాలు సమర్పించి, ముత్తైదువులకు తాంబూలాలు ఇచ్చి ఆశీర్వాదాలు పొందుతారు. నేటి వేగవంతమైన జీవితంలోనూ వరలక్ష్మీ వ్రతం మన సంస్కృతి, కుటుంబ విలువలు, భక్తి సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప ఆచారంగా నిలుస్తోంది. భక్తి, వినయం, సేవాభావంతో ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా మన జీవితాల్లో శాంతి, భాగ్యం, సంతోషం నెలకొనాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు.

# సోనాల ఘనంగా మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి

**సోనాల, ఆగస్టు 20 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల కేంద్రంలోని భారత ప్రభుత్వ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు లోలపు పోశెట్టి మాట్లాడుతూ దేశంలో 1984 నుండి 1989 దేశ ప్రధానిగా ఎన్నో సేవలందించారని విద్య వ్యవస్థలో కంప్యూటర్, సాంకేతిక విద్య, దేశంలో కమ్యూనికేషన్ వ్యవస్థ, 18 సంవత్సరాలకే ఓటు హక్కు ఉండాలని, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుడాల అనిష్, డిసిసి ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్, సోనాల మండల సర్పంచుల అధ్యక్షుడు అధ్యక్షులు చౌహాన్ వినోద్ సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న, మాజీ సర్పంచులు



సోయం బాపూరావు, సీనియర్ నాయకులు బాశెట్టి. సుదర్శన్, చిలుకూరి నరేందర్, రాజారాం, ఇబ్రహీం ,బందు, సుధీర్ కుమార్, మద్దెల మహేష్, భోజరాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయువాది ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా.. యువత, ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి

### 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు కల్పించిన రాజీవ్ గాంధీ ఆశ సాధనగా యువత ఫోటో హక్కు పొందాలి ఎమ్మెల్యే బొజ్జుపటేల్ వెల్లడి

**ఖానాపూర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. యువతకు ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేలా రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక మని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని నమ్మిన రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభమైన సర్ ప్రక్రియలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ఒక యువకుడికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్వయంగా ఫారం--6 దరఖాస్తును నింపి, ఓటు హక్కు నమోదుకు శ్రీకారం చుట్టారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. బూత్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని 18 సంవత్సరాలు నిండిన యువతకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి



ఒక్కరి ఫారం--6 దరఖాస్తు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తూనే.. నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేస్తూ.. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ

**సోనాల ఆగస్టు 20 ప్రజాజ్యోతి** స్థానిక సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న అంతర్విభాగ (ఇన్-పేషెంట్) రోగులకు మరియు చికిత్స నిమిత్తం వచ్చిన వారికి పండ్లను అందజేశారు. రోగుల త్వరిత కోలుకోవడానికి పోషకాహారం మరియు పండ్లు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వైద్యాధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారులు,



ఆరోగ్య సిబ్బంది, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దళితవాడ స్మశాన సమస్యను పరిష్కరించండి

**వారం రోజుల్లోపు పరిష్కరించకపోతే రోడ్లను దిగ్బంధిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు.**

**తుగ్గలి:** తుగ్గలి మండల కేంద్రంలో ఉన్న దళితవాడ స్మశాన సమస్యను పరిష్కరించి, మండల వ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లను వారంలోపు మరమ్మతులు చేయకపోతే రోడ్లను దిగ్బందిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం డి ఆనంద్ బాబు హెచ్చరించారు.గురువారం తుగ్గలి మండల కేంద్రంలోని రామాలయం కమ్యూనిటీ హాల్లో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం సిపిఎం మండల నాయకులు రంగస్వామి అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం సిపిఎం మండల కమిటి బృందం రాతన మరియు తుగ్గలి మండల కేంద్రంలో గుంతలు పడ్డ రోడ్లను, తుగ్గలి దళితవాడ స్మశాన స్థలాన్ని పరిశీలించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.డి ఆనంద్ బాబు, మండల కార్యదర్శి శ్రీ రాములు, మండల నాయకులు రంగస్వామి మాట్లాడుతూ గ్రామాల మధ్యనే రోడ్లపై గుంతలు ఏర్పడి గ్రామ ప్రజలతో పాటు వాహనదారులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏలిన వారికి మాత్రం ఏమాత్రం పట్టడం లేదని వారు విమర్శించారు.పత్తికొండ నుండి గుత్తికి వెళ్లే ప్రధానమైన రహదారిలో రాతన గ్రామంలో 20 మీటర్ల పరిధిలో గుంతపడి అనేకమంది ప్రమాదాల బారిన పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.తుగ్గలి ప్రారంభంలోనూ, రైల్వే బ్రిడ్జి కింద గుంతల మయంగా ఉన్న గుర్తించడం లేదన్నారు,గత సంవత్సర కాలంగా రాతన తుగ్గలి ఎర్రగుడి జొన్నగిరి గ్రామాలలో రోడ్ల మరమ్మతులు నిర్వహించాలని ఆందోళనలు నిర్వహించి వినతి పత్రాలు ఇచ్చినా వినే వారే కరువయ్యారన్నారు.వారం రోజుల్లోపు ఈ రోడ్లు మరమ్మత్తులు చేయకపోతే రోడ్లను దిగ్బందించి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. అలాగే తుగ్గలి మండల కేంద్రంలోని దళితవాడ స్మశాన వాటికకు వెళ్లాలంటే దళితపేట నుండి ఒకసారి వాగు దాటి బండి రస్తాలో వెళ్లి తిరిగి స్మశానం దగ్గరికి వెళ్లిన తర్వాత ఆ వాగును తిరిగి దాటాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.వాగులు దాటేందుకు బ్రిడ్జిలు నిర్మించాలని ఎన్నిసార్లు మొత్తుకున్నా కనికరించకపోవడంతో దళితులే చందాలు వేసుకొని స్మశానం దగ్గర చిన్నపాటి బ్రిడ్జిని ఏర్పాటు చేసుకున్నార్నారు.అయినా స్మశానంలోకి వాగు నీళ్లు వచ్చి గుట్టలు సైతం కొట్టుకుని పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దళితపేట వద్ద బ్రిడ్జి నిర్మించడంతోపాటు స్మశానంలో మట్టితోలి గుట్టలు,అందులోని శవాలు కొట్టుకొని పోకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగాధర్, ప్రసాద్,శికామణి,కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించిన జనసేన తెర్నేకల్ వెంకప్ప

**దేవనకొండ :** ఆలూరు నియోజకవర్గంలోని పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన వసతులు, బియ్యం నాణ్యతను జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తెర్నేకల్ వెంకప్ప పరిశీలించారు.గత వారం తెర్నేకల్ జెడ్పీ హైస్కూల్ ను, నిన్న దేవనకొండ జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇటీవల సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత గతంతో పోలిస్తే ఆశించిన స్థాయిలో లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.

## భూగర్భ జలాలు ఎండిపోతున్నాయి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

సి. బెళగల్ కోడుమూరు నియోజకవర్గంలో భూగర్భ జలాలు ఎండిపోతున్నాయని త్రాగునీటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు..ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు.శాసనసభసమావేశాల్లో భాగంగా ఆయన నియోజ కవర్గంలోని నీటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల ప్రజలకు తాగు నీరు లభించక ఇబ్బందులు పడుతున్నారని,అలాగే వేసిన పంటలను కూడా రైతులు తొలగించాల్సి

## నిర్మల్ జిల్లా ప్రోహిబిషన్ యూనియన్ కార్యవర్గం



**ఖానాపూర్ ఆగస్టు 20( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ప్రొహిబిషన్ హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ కార్యవర్గ ఎన్నికలు గురువారం జరిగాయి ఇందులో అధ్యక్షులుగా జాదవ్ శ్యామ్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఎ రాజేశ్వర్, కోశాధికారిగా సాయిని మహేష్, ఉపాధ్యక్షులుగా టీ లింబాద్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్ సురేష్ సింగ్, సహకార దర్శిగా బి మేరీ, ప్రచార కార్యదర్శిగా శిరీష, ముఖ్య సలహాదారులుగా వంశీధర్ సౌజన్య లను ఎన్నుకున్నారు. ఎన్నికలకు అధికారులుగా ఎన్ రంగస్వామి, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.అభిశేఖర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్ సరోజ.జూనియర్ అసిస్టెంట్ దేవిక లున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు హెడ్ కాన్స్టేబుల్ కాన్స్టేబుల్ లా సంక్షేమం కోసం పనిచేస్తాం అని తెలిపారు.

## కీసరలో టిఫిన్ సెంటర్లో అగ్ని ప్రమాదం

**మేడ్చల్ :** కీసర గ్రామంలో టిఫిన్ సెంటర్లో సిలిండర్ లీకేజీతో ఒక్కసారిగా మంటలు చెల రేగాయి. ఉదయాన్నే టిఫిన్ తయారీ కోసమై సిలిండర్ వెలిగించడంతో ఒక్కసారిగా మం టలు ఎగిసిపడ్డాయి అక్కడున్న వారు వెంటనే అప్రమత్తమై బయటకు పరుగులు తీ శారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. . ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం...

**తుగ్గలి:** భారత ఎన్నికల సంఘం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నందు అభ్యంతరాల సవరణ కొరకు ప్రత్యేక క్యాంపెయిన్లను నిర్వహిస్తున్నట్లు తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.గురువారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 31.07.2026 నుండి 30.08.2026 వరకు క్లెయిములు మరియు అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని ఆయన తెలియజేశారు.ప్రజలకు మరింత చేరువలో సేవలు అందించేందుకు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విస్తృతంగా నిర్వహించేందుకు ఆగస్టు నెల 22,23,29 మరియు 30 తేదీలలో కర్నూలు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించబడుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం నందు సంబంధిత బూత్ లెవల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉండి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారని,ఫారం-6 అర్హత కలిగిన కొత్త ఓటర్ల నమోదు చేస్తారని, ఫారం-7 ద్వారా మరణించిన వారు, ఇతర ప్రదేశాలకు తరలి వెళ్లిన వారి పేర్ల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని,ఫారం-8 ద్వారా పేరు, వయస్సు,చిరునామా వంటి వివరాలలో దిద్దుబాట్లు నిర్వహిస్తారని,ఫారం-8ఎ ద్వారా ఒకే నియోజకవర్గంలోపు చిరునామా మార్పులను అధికారులు నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు.కావున కర్నూలు జిల్లా ప్రజలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలను సద్వినియోగం చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చేసుకోవాలని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.

## ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపల్

**రూపారెడ్డి హత్యకు ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాల నిరసన**

**నేడు పాఠశాలల బందు**



**ఖానాపూర్ ఆగస్టు 20( ప్రజా జ్యోతి )**ఖానాపూర్ ప్రైవేట్ పాఠశాలల ట్రస్మా ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సృష్టించిన నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి హత్యను ఖండిస్తూ, నిరసన కార్యక్రమం గురువారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు సిబ్బంది జరిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని కృంగ తీస్తాయి అని అన్నారు. విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లి, పాఠాలు బోధించే ఉపాధ్యాయుల పైన దాడికి పాల్పడడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇలాంటి పునరావృతం కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీస్ వ్యవస్థ విద్యార్థులలో మార్పు కలిగేలా కార్యక్రమాలను నిర్వహించి, సమాజంలో మార్పు కోసం కృషి చేయాలని కోరారు. రూపా రెడ్డి పై దాడిని ఖండిస్తూ శుక్రవారం రోజున ఖానాపూర్ డివిజన్ స్థాయిలో ప్రైవేటు పాఠశాల ల బంద్ కు పిలుపునిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ఖానాపూర్ అధ్యక్షులు మూల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మదిరె శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ పడాల ప్రభాకర్, ట్రెజరర్ నాగమౌళి, రాష్ట్ర బాధ్యులు పుప్పాల మల్లేష్, ప్రైవేట్ పాఠశాల కరెస్పాండెంట్లు గాండ్ల శ్రీనివాస్, ఆకుల విష్ణు, గంగాధర్, విద్యాలత, మనోహర స్వామి, అన్ని పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమానత్వానికి ప్రతీక సంత్ గురు రవి దాస్

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానందం**

**జిల్లా బీజేపీ దళిత మోర్చ అధ్యక్షులు బేర దేవన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, ( ప్రజా జ్యోతి)** సమాజంలో సమానత్వానికి ప్రతీక గురు సంత్ రవిదాస్ అని బీజేపీ అదిలాబాద్ శా సనసభ్యు లు తెలిపారు.గురువారం ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో ఈ నెల 23 వ తేదీన నాంపల్లి ఎగ్జి బిషన్ గ్రౌండ్స్‌లో జరిగే కలశ్ వందన్ అభియాన్ కార్య క్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ శ్రేణులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యు లు పాయల శంకర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన బాధ్యతా యుత సమాజానికి వారు సూచించిన మార్గంలో సమాజాన్ని నిర్మించాల్సిన అ వసరం ఎంతైనా ఉందని ప్రజలను కోరారు. ఈ నెల 23 న జరుగు కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు, సంత్ రవిదాస్ భక్తులు, అంబేద్కర్ సంఘాలు అభి మానులు అందరూ తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానందం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బేర దేవన్న, దళిత మోర్చ ఆదికార ప్రతినిధి వాఘ్మారే శైలందర్, బోండ్ల నారాయణ తదితరు లు పాల్గొన్నారు.